ప్రజాశక్తి

గురువారం 13 ఫిబ్రవరి 2025 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మాబు

'వెలిగొండ'కు తక్షణమే

రూ.2 వేల కోట్లు కేటాయించాలి

- నిధుల సాధనకు ఐక్య ఉద్యమాలు చేపట్టాలి..
- ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రౌండ్‌టేబుల్ సమావేశం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ


వెలిగొండ ప్రాజెక్టు పూర్తయ్యేందుకు ప్రభుత్వం తక్షణ గ్రాంట్‌గా రూ.2 వేల కోట్లు కేటాయించాలని వక్తలు డిమాండ్ చేశారు. ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమయ్యే రూ.4 వేల కోట్ల నిధుల సాధన కోసం ఐక్య కార్యాచరణ రూపొందించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. వెలిగొండ ప్రాజెక్టు నిధులు మంజూరు కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం నాడు స్థానిక ఎల్బీజీ భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. గత 30 ఏళ్లు గా పాలక పార్టీలు వెలిగొండ ప్రాజెక్టును ఓటు బ్యాంకుగా మలచుకొని లబ్ధి పొందుతున్నాయే తప్ప ప్రజల ప్రయోజనాల గురించి ఆలోచించిన దాఖలాలు లేవని విమర్శించారు. ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయడంలో ప్రభుత్వాలు తీవ్ర అలసత్వం ప్రదర్శిస్తున్నాయని దునుమాడారు. ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు జుజ్జూరి జయంతిబాబు అధ్యక్షతన జరిగిన ▶ 2లో

అసైన్డ్ భూమి అక్రమ రిజిస్ట్రేషన్


- సుచర్ ఇండియా బయోటెక్ సీఈవో పేరుతో 20 ఎకరాలు బదలాయింపు
- 18 ఏళ్లకు ఆ పొలం ఆక్రమించి.. కట్టడాలు
- రైతు భరోసా ఆగిందని ఆన్‌లైన్‌లో చూసుకుంటే హక్కుదారుల పేర్లే గల్లంతు
- అర్ధవీడు మండలం, పెద కందుకూరులో ఈ అక్రమ వ్యవహారం
- సిఎం చంద్రబాబు, కలెక్టర్, ఎస్పీలకు బాధితుల ఫిర్యాదు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

అర్ధవీడు మండలం, పెద కందుకూరు గ్రామంలో 1994లో ఐదుగురు పేద ముస్లిములకు ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ భూమి 20 ఎకరాలను 2006లో హైదరాబాద్‌కు చెందిన సుచర్ ఇండియా బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సీఈవో వై.కిరణ్‌కుమార్ పేరుతో కంభం సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్టర్ అయ్యింది. అసైన్డ్ భూమిని ఓ కంపెనీ సీఈఓ పేరుతో ఎలా రిజిస్ట్రేషన్ చేశారన్నదీ అంతు చిక్కని వ్యవహారంగా మారింది. ఇప్పటివరకూ ఈ భూమిలో హక్కుదారులే సాగులో ఉన్నారు. అయితే ఇటీవల రైతు భరోసా ఆగిపోయింది. ఏం జరిగిందో వెళ్లి ఆన్‌లైన్‌లో చూసుకుంటే వారి పేర్లే లేవు. లబోదిబోమంటూ సిఎం చంద్రబాబుకు, కలెక్టర్, ఎస్పీలకు బాధితులు ఫిర్యాదు చేశారు. అయితే ఇటీవల వరకూ మౌనంగా ఉన్న ఆ కంపెనీ సీఈవో ఇటీవలే ఆ భూమిని ఆక్రమించి.. చుట్టూ ఫెన్సింగ్ వేశారు. బాధితులు వెళితే వారిని తరిమేశారు. ఈ భూమిని తమకు రిజిస్ట్రేషన్ చేశారని బుకాయించారు. అధికారులూ దీన్ని ఎటూ తేల్చకుండా చోద్యం చూస్తున్నారు. వెంటనే రిజిస్ట్రేషన్ రద్దు చేసి.. హక్కుదారులకు అప్పగించాల్సిన అధికారులు కాలయాపన చేస్తున్నారని బాధితులు వాపోతున్నారు. అసలు అసైన్డ్ భూమిని ఎలా రిజిస్ట్రేషన్ చేశారన్నదీ తేలాల్సి ఉంది.



పరిమి వజ్రమ్మ పేరుతో ఉన్న పాస్‌పుస్తకం



:: IN FAVOUR OF ::

SUCHIRINDIA BIO-TECH PRIVATE LIMITED, Regd., Office 50-B SUCHIR CAPITAL, Journalist Colony, Jubilee Hills, Hyderabad. Represented by its Chief Executive Officer, Sri Y.KIRANKUMAR, S/o. Y.VENKATESWARLU, Aged about 38 years

(HEREINAFTER CALLED THE "PURCHASER")

WHEREAS the Vendors herein are the absolute owners and possessors of the land bearing Sy.No.75/1C Ac.4.89 Cents,75/1D Ac 4.89 Cents admeasuring Ac.9.78 Cents., Situated at PEDDA KANDUKURU VILLAGE and Gramapanchayat, Ardhaveedu Mandal, Prakasham Dist., the same is acquired by their ancestors.

WHEREAS the Vendor is in need of money for his urgent financial necessities and therefore offered to sell above said property, free from encumbrances for a total the same for the said consideration. (Hereinafter called the schedule property):

అసైన్డ్ భూమిని రిజిస్ట్రేషన్ చేసిన పత్రం

హక్కుదారులు ఎవరంటే..

పెదకందుకూరు రెవెన్యూ గ్రామ పరిధిలో సర్వే నెంబరు 75లో నూర్‌భాషా ▶ 2లో



స్థలంలో ఏర్పాటు చేసిన కంచె

అసైన్డ్ భూమి అక్రమ రిజిస్ట్రేషన్..

(మొదటిపేజీ తరువాయి)

సిద్దయ్యకు 2.90 ఎకరాలు, నూర్‌బాషా కాశింకు 2.80 ఎకరాలు, నూర్‌బాషా మీరావలికి 4.89 ఎకరాలు, పరిమి వజ్రమ్మకు 4.89 ఎకరాలు, కొత్తపల్లి మంజులకు 4.89 ఎకరాలు 1994లో డికె పట్టాలు ఇచ్చారు. అప్పటి నుంచి వీళ్లు సాగులో ఉన్నారు. 2006లో పట్టాదారు పాసుపుస్తకాలు కూడా మంజూరు చేశారు. రైతుభరోసా కూడా అందుకుంటున్నారు.

2006లో అక్రమ రిజిస్ట్రేషన్

2006లో సుచర్ ఇండియా బయోటెక్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ సీఈఓ కిరణ్‌కుమార్ పేరుతో ఈ మొత్తం భూమి రిజిస్ట్రేషన్ చేశారు. అదెలాగంటే హక్కుదారుడైన నూర్‌భాషా కాశిం పేరుకు బదులు షేక్ ఖాశింసాహెబ్ పేరుతో చెరుకుపల్లి ఆంజనేయులు ఫొటో పెట్టారు. పరిమి వజ్రమ్మ పేరు ఎదుట మరో మహిళ ఫొటో పెట్టి వీరే హక్కుదారులుగా చూపి అక్రమ రిజిస్ట్రేషన్ చేశారు. అంటే హక్కుదారుల ఫొటోలకు బదులు వేరేవాళ్ల ఫొటోలు పెట్టి గుట్టుగా చేసేశారు. వజ్రమ్మ సంతకం చేస్తుంది. అయితే నకిలీ వేలిముద్ర వేసినట్లు రిజిస్ట్రేషన్ పత్రాల్లో గుర్తించారు. రైతుభరోసా ఆగడంతో రికార్డులు పరిశీలించగా ఆన్‌లైన్‌లో ఇటీవలే పేర్లు మార్చేశారు. అందరికీ భారీగా ముడుపులు ముట్టాయని బాధితులు ఆరోపిస్తున్నారు.

సిఎం, కలెక్టర్ ఎస్పీలకు ఫిర్యాదు

అక్రమ రిజిస్ట్రేషన్‌తో తమ భూమిని కాజేశారంటూ స్థానిక అధికారులకు పిర్యాదు చేస్తే ఎవరూ పట్టించుకోలేదు. దీంతో బాధితులు సిఎం చంద్రబాబుకు ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలకూ మార్కాపురం సబ్ కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేశారు. పై నుంచి కిందకు విచారణ కోసం ఆ అర్జీలు వెళ్లాయి. స్థానిక అధికారులు వీటిని సీరియస్‌గా తీసుకోవడం లేదని బాధితుల ఆరోపణ.

కోర్టుకు వెళ్లి వివాదంగా మార్చిన కొనుగోలుదారుడు

అసైన్డ్‌భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకోవడమే చట్టవిరుద్ధం. పైగా ఈ భూమి తనదేనంటూ బాధితులపైనే సుచర్ ఇండియా కంపెనీ యజమానిగా ఉన్న కిరణ్‌కుమార్ గిద్దలూరు కోర్టులో కేసు వేశారు. దీంతో బాధితులూ తమ వైపు నుంచి హక్కుపత్రాలు వగైరా కోర్టుకు సమర్పించారు. కేసు కొనసాగుతోంది.

తహశీల్దార్ తాత్సారం

అసైన్డ్ భూమి రిజిస్ట్రేషన్ జరిగిందంటే ఆఘమేఘాలపై స్పందించి దాన్ని రద్దు చేయాల్సిన అర్ధవీడు తహశీల్దారు ఈ వ్యవహారాన్ని తాత్సారం చేస్తున్నట్లు తెలుస్తోంది. పైనుంచి వచ్చిన ఫిర్యాదుకు ఆయన సమాధానం రాస్తూ ఈ భూమి అసైన్డ్‌గానే ఉందని, అయితే కొన్న వ్యక్తి కోర్టుకు వెళ్లినందున ఇద్దరికీ నోటీసులు ఇచ్చి తరువాత చర్యలు తీసుకుంటామని రాశారు. వాస్తవానికి తహశీల్దారే ఆ భూమి అసైన్డ్ కాబట్టి వెంటనే రిజిస్ట్రేషన్ రద్దు చేయడానికి చర్యలు తీసుకోవాలి. పిఓటి యాక్టు ప్రకారం దాన్ని కాపాడి హక్కుదారులకు అప్పగించాలి. ఆ ప్రక్రియ జరగలేదు.

కేసుకు వెనుకాడుతున్న పోలీసులు

ఈ భూమి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తులు బడాబాబులు కావడంతో బాధితులు ఇచ్చిన ఫిర్యాదును తీసుకొని కేసు నమోదు చేయడానికి కూడా స్థానిక పోలీసులు వెనుకాడుతున్నారు. కేసు కూడా స్వీకరించడం లేదని బాధితులు వాపోతున్నారు. పైగా 'పెద్దవాళ్లతో పేచీలు ఎందుకు? రాజీ చేసుకోండి? భూమిని వదులుకోండి..' అని సలహాలు ఇస్తున్నారని బాధితులు చెబుతున్నారు. దీంతో రిజిస్టర్ పోస్టులో ఫిర్యాదు పత్రాన్ని పంపామంటున్నారు.

కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకుంటేనే.?

అసైన్డ్ భూమి రిజిస్ట్రేషన్ జరగడమే చట్టవిరుద్ధం. దీనికి మండలస్థాయి అధికారులే బాధ్యులు. వాస్తవంగానైతే ఆ సమయంలో ఉన్న రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి. ఏళ్ల తరవాత ఈ అక్రమం వెలుగుచూసింది. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.



అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

ప్రభుత్వ వైద్యసేవలపై అవగాహన

ప్రజాశక్తి - అద్దంకి

ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలు ప్రజలు వినియోగించుకోవాలని సామాజిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ శరత్ కుమార్ అన్నారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో గుండెపోటు వచ్చిన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అందుబాటులో ఉన్న ఇంజక్షన్, వైద్య సేవల కోసం వచ్చిన రోగులకు అవగాహన కల్పించారు. గుండెపోటు వచ్చిన వారికి రూ.40 వేల విలువైన ఇంజక్షన్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అనంతరం వైద్యసేవలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిత జ్యోతి, జి.ప్రదీప్తి, జిజమెర్సీ, పీజీ వైద్యులు పాల్గొన్నారు.

'వెలిగొండ'కు తక్షణమే రూ.2 వేల కోట్లు కేటాయించాలి

(మొదటిపేజీ తరువాయి)

రౌండ్ టేబుల్ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ 'విజన్ 2047' పేరుతో కలల ప్రపంచాన్ని సష్టిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు 2026 నాటికి వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ఆలోచించాలన్నారు. ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి రూ.4 వేల కోట్లు అవసరం అవుతాయని, దీనికి తక్షణంగా రూ.2 వేల కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాగా గుర్తించిన కేంద్రం, ఆ మేరకు నిధులు కేటాయించకపోవడం పట్ల ప్రజలపై ఏపాటి శ్రద్ధ ఉందో అర్థం చేసుకోవాలన్నారు. 38 మండలాలుగా ఉన్న ప్రకాశం జిల్లాలో 75 శాతం మండలాల ప్రజల ప్రాణాధారమైన ప్రాజెక్టు పట్ల పాలకులు అవలంబిస్తున్న వైఖరిని ఆయన తప్పుపట్టారు. ప్రాజెక్టు అంకురార్పణ చేసిన ఎన్టీఆర్, జలయజ్ఞం చేపట్టిన వైయస్.రాజశేఖర్‌రెడ్డి తప్ప మిగిలిన ముఖ్యమంత్రులెవరూ వెలిగొండపై శ్రద్ధ చూపలేదన్నారు. ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకటరావు మాట్లాడుతూ నీటి వనరుల ద్వారా అభివద్ధి సాధ్యమని గుర్తించిన పాలకులు వెలిగొండకు రూపకల్పన గావించి, అమలులో అలసత్వం ప్రదర్శించడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వరద నీటి ద్వారా 53 టీఎంసీల సాగునీరు, తాగునీరు అందించేందుకు అనువైన ప్రాజెక్టుకు నిధులు రాబట్టేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్.నారాయణ మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా వెలిగొండ సాధన కోసం ఉద్యమాలు కొనసాగించవలసిన పరిస్థితి ఏర్పడటం పట్ల విచారం వ్యక్తం చేశారు. వెలిగొండ ప్రాంత ప్రజలను మభ్యపెట్టి 'జాతికి అంకితం' పేరుతో జగన్మోహన్‌రెడ్డి చేసిన నిర్వాకం వల్ల కొల్లం వాగు పూడిపోయిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మాబు మాట్లాడుతూ వెలిగొండ ప్రాంత వాసులు సాగునీటి కోసం వేలాది అడుగుల్లో బోర్లు వేసినప్పటికీ, పంటలు కాపాడుకోలేక భూములు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశం వాసులు సాగునీటితో పాటు తాగునీటికి అలమటిస్తున్న వైనాన్ని గుర్తు చేశారు. ఫ్లోరిన్ బారినపడి, ఎముకల పటుత్వం కోల్పోయి ప్రజలు, పశుపక్షాదులు అలమటిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్వాసితులు 600 మంది పరిహారం అందకుండానే మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ బతకలేక వలస బాట పడుతున్న వైనాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి బాలకోటయ్య మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ప్రజాప్రతినిధులకు నీటి వ్యాపారం, మద్యం వ్యాపారం తప్ప వెలిగొండ ప్రాజెక్టు గురించి ఆలోచించే స్థితిలో లేరని విమర్శించారు. రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి కె.లలితకుమారి మాట్లాడుతూ ప్రాజెక్టు విషయంలో రాజకీయ పార్టీలు తీవ్ర అలసత్వం ప్రదర్శిస్తున్నాయని ఆరోపించారు. సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు ఆర్ మోహన్ మాట్లాడుతూ ప్రజాపోరాటాల ద్వారానే నిధులు రాబట్టగలమన్నారు. పాలకుల మెడలు వంచి నిధులు రాబట్టడానికి ఐక్య కార్యాచరణ రూపొందించాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘ రాష్ట్ర కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం రమేష్, సిపిఎంఎల్ రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి సుబ్బారావు, లోక్‌సత్తా జిల్లా అధ్యక్షులు రఫీ పేర్కొన్నారు. ప్రాజెక్టు విధులు రాబట్టేందుకు ఫిబ్రవరి 20న అన్ని మండల కేంద్రాలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెంట్యాల హనుమంతరావు, రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.వీరారెడ్డి, సిపిఎం సీనియర్ నాయకులు వై.సిద్ధయ్య, అభ్యుదయ రచయిత పిన్నిక శ్రీనివాసరావు, అఖిలభారత రైతుకూలీ సంఘం నాయకులు హనుమంతరావు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి.రఘురాం, గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు, చుంచు శేషయ్య, విశ్రాంత ప్రిన్సిపల్ ఎవి.పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధ తాళలేక... విత్తనాల వ్యాపారి ఆత్మహత్య

ప్రజాశక్తి- సంతమాగులూరు

అప్పుల బాధ తాళలేక ఓ వ్యక్తి పురుగు మందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన మండల పరిధిలోని కొమ్మాలపాడు గ్రామం సమీపంలో అద్దంకి బ్రాంచి ఎన్ఎస్‌పి కెనాల్ గట్టుపై బుధవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... అద్దంకి పట్టణంలోని పసుమర్తి పాలెంకి చెందిన సిద్ధారపు సుబ్బారెడ్డి (50) విత్తనాల వ్యాపారం చేస్తున్నాడు. విత్తనాల అమ్మకాలు జరగక అప్పుల పాలయ్యాడు. తీసుకున్న అప్పులు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో మనస్థాపానికి గురై కొమ్మాలపాడు ఎన్ఎస్ పి కాలువ వద్దకు వచ్చాడు. అక్కడ కూల్ డ్రింక్ బాటిల్‌లో పురుగుమందు కలిపి తాగి మృతి చెందినట్లు సుబ్బారెడ్డి కుమారుడు సిద్ధారపు శ్రీనివాస రెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పట్టాభిరామయ్య తెలిపారు.


బెల్లం ఊటను ధ్వంసం చేస్తున్న దృశ్యం

200 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయ పరిధిలో గల సంగంతాండా అటవీ సమీప ప్రాంతాల్లో బుధవారం దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సిఐ సిహెచ్ శ్రీవాసులు తెలిపారు. ఈ దాడుల్లో నాటు సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 200 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు చెప్పారు. నాటుసారా బట్టీలను పగులగొట్టామన్నారు. ఎవరైనా యర్రగొండపాలెం, పుల్లచెరువు, త్రిపురాంతకం మండలాల పరిధిలో నాటు సారా తయారు చేసినా, విక్రయించినా, అక్రమ మద్యం కలిగి ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. నాటుసారా తాగి వ్యాధుల బారిన పడవద్దని హితవు పలికారు.


వివరాలు వెల్లడిస్తున్న సిఐ ప్రభాకరరావు

చోరీ కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్ద దోర్నాలలోని ఇందిరా నగర్‌లో రాజేష్ ఇంట్లో ఈనెల 3వ తేదీన జరిగిన దొంగతనం కేసులో నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెడుతున్నట్లు యర్రగొండపాలెం సీఐ ప్రభాకరరావు తెలిపారు. బుధవారం పెద్ద దోర్నాలలోని పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిందితుడు నంద్యాల జిల్లా ఆత్మకూర్ గ్రామానికి చెందిన మహబూబ్ బాషా పలు దొంగతనాల కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో దోర్నాల ఎస్ఐ వి.మహేష్, రైటర్ మోహన్, కానిస్టేబుల్ శ్రీను, నారాయణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


కోటేశ్వరరావుకు నివాళులర్పిస్తున్న నూకసాని బాలాజీ

బండి కోటేశ్వరరావుకు ఘన నివాళి

ప్రజాశక్తి-సింగరాయకొండ

సింగరాయకొండ రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు బండి కోటేశ్వరరావుకు ఘనంగా నివాళులర్పించారు. బుధవారం ఆయన స్వగ్రామం మూలగుంటపాడులో పెద్ద ఖర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, ప్రముఖ వైద్యులు డాక్టర్ బి.హరిబాబు, సిపిఎం నాయకులు ముప్పరాజు కోటయ్య, జి.వెంకటేశ్వర్లు, జివిబి కుమార్, వినోద్, వెంకట్రావు, టంగుటూరి రాము, వి.మోజెస్, కెజీ మస్తాన్, వైసిపీ నాయకులు జూపూడి ప్రభాకర్ రావు, మాజీమంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, మాజీ పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, ఎమ్మెల్సీ పర్వతనేని చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ బత్తుల అశోక్ కుమార్ రెడ్డి, వైసిపీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే సుల్తాన్ తదితరులు హాజరై ఘనంగా నివాళులర్పించారు. కోటేశ్వరరావు సతీమణి రాజరాజేశ్వరమ్మని, కుమారులు బండి లక్ష్మీనారాయణ, బండి రమేష్ నాయుడును పరామర్శించారు.

తల్లి, కుమారుడు ఆత్మహత్య

కోడలు విడాకుల నోటీసు పంపించడంతో కుమారుడు బలవన్మరణం

కుమారుడి మృతిని తట్టుకోలేక ఉరేసుకున్న తల్లి

రేపల్లె పట్టణంలో హృదయ విదారక ఘటన


రాజకుమారి మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి-రేపల్లె

భార్య కాపురానికి రాదేమోనని యువకుడు బలవన్మరణానికి పాల్పడగా.. కొడుకు మృతిని తట్టుకోలేక తల్లి కూడా ఆత్మహత్య చేసుకున్న ఘటన రేపల్లెలో బుధవారం వెలుగుచూసింది. రేపల్లె పట్టణంలోని నాలుగో వార్డు, రజకవారి వీధిలో వెల్లటూరు రాజకుమారి (55) తన కొడుకు నాగేంద్ర (26), కోడలు లక్ష్మీ తిరుపతమ్మతో కలిసి నివాసం ఉంటున్నారు. నాగేంద్ర, లక్ష్మీతిరుపతమ్మకు షణ్ముఖ ఆంజనేయ అనే నాలుగేళ్ల కుమారుడు ఉన్నాడు. మూడు సంవత్సరాల క్రితం భార్యా భర్తల మధ్య మనస్పర్థలు రాగా లక్ష్మీతిరుపతమ్మ తన కొడుకుని తీసుకొని వెళ్లి.. పుట్టింటి వద్దే ఉంటుంది. కొద్ది రోజుల క్రితం లక్ష్మీతిరుపతమ్మ తన భర్త నాగేంద్రకు విడాకుల నోటీసు పంపించింది. తన భార్య తన వద్దకు రాదేమోనన్న మనస్తాపంతో ఈ నెల 10న ఇంట్లో ఎవరూ లేని సమయంలో నాగేంద్ర ఆత్మహత్య చేసుకున్నాడు.


రాజకుమారి(ఫైల్)


నాగేంద్ర (ఫైల్)

కొడుకు చనిపోవడం చూసిన నాగేంద్ర తల్లి రాజకుమారి ఇక ఈ జీవితం తనకు ఎందుకు అనుకుందో ఏమో పాపం తాను కూడా ఉరివేసుకొని చనిపోయింది. రాజకుమారి భర్త గతంలోనే మృతిచెందారు. గత రెండు రోజులుగా ఇంట్లో నుండి ఎవరూ బయటికి రాకపోవడం, ఇంటి నుండి దుర్వాసన రావడం గమనించిన స్థానికులు నాగేంద్ర బంధువులకు సమాచారం అందించారు. నాగేంద్ర బాబాయ్ వెల్లటూరు శ్రీమన్నారాయణ మృతదేహాలను పరిశీలించి.. పోలీసులకు సమాచారం అందించారు. రేపల్లె పట్టణ సిఐ మల్లికార్జునరావు, ఎస్ఐ రాజశేఖర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రీసర్వే పనులు పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి-కొత్తపట్నం

కొత్తపట్నం మండలంలోని ఆలూరులో జరుగుతున్న రీసర్వే ప్రదేశాన్ని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రీసర్వేను వేగవంతం చేయాలన్నారు. ప్రతి రైతుకు వారం రోజుల ముందే నోటీసులు ఇవ్వాలని, రీసర్వే చేసే సందర్భంలో ప్రతి రైతు అందుబాటులో ఉండే విధంగా రెవెన్యూ సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. వీఆర్వోలు అందరూ అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్న, ఏడీ సర్వేయర్ గౌస్, తహశీల్దార్ మధుసూదన్ రావు, సర్వేయర్ సుధీర్ బాబు, వీఆర్వోలు పాల్గొన్నారు.


సర్వే పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

నాగులుప్పలపాడు: భూముల రీసర్వేలో లోపాలు ఉండరాదని డిప్యూటీ కలెక్టర్ రవికుమార్ అన్నారు. బుధవారం మండలంలోని పోతవరం లో జరుగుతున్న రీసర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ రైతులకు ముందుగానే నోటీసులు ఇవ్వాలన్నారు. భూముల మ్యూటేషన్ విషయంలో నిబంధనలు ఉల్లంఘించరాదని అధికారులకు సూచించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె.ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో 'గురుకుల' విద్యార్థుల ప్రతిభ

అభినందించిన మంత్రి స్వామి

ప్రజాశక్తి-సింగరాయకొండ

జేఈఈ మెయిన్స్‌లో ప్రతిభ చూపి జేఈఈ అడ్వాన్స్‌కి అర్హత సాధించిన డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులాల విద్యార్థులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఓ ప్రకటనలో అభినందించారు. కర్నూలు జిల్లా చిన్న టేకూరు, ఎన్టీఆర్ జిల్లా ఈడుపుగల్లు, గుంటూరు జిల్లా అడవి తక్కెళ్లపాడులోని డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో ప్రత్యేకంగా విద్యార్థులకు జేఈఈలో ఉచితంగా ప్రభుత్వం శిక్షణ ఇస్తోంది. ఈ మూడు పాఠశాలల్లో మొత్తం 190 మంది శిక్షణ పొందగా అందులో 110 మంది అడ్వాన్స్‌కి అర్హత సాధించారు. 11 మంది 90కి పైగా పర్సంటైల్ సాధించారు. చినటేకూరు గురుకుల విద్యార్థి అడపాక నవీన్ 97.61 శాతం పర్సంటైల్ సాధించి మొదటి స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కష్టపడి చదివిన విద్యార్థులకు, వారిని ప్రోత్సహించిన అధ్యాపక సిబ్బందికి అభినందనలు తెలిపారు. వీరి స్ఫూర్తితో వచ్చే ఏడాది మరింత మంది విద్యార్థులు జేఈఈ మెయిన్స్‌లో పర్సంటైల్ సాధించాలన్నారు. కూటమి ప్రభుత్వంలో కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో విద్యాబోధన అందిస్తున్నామన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు.పేద పిల్లలు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి లక్ష్యమని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.

చెట్ల తొలగింపు పనుల పరిశీలన

ప్రజాశక్తి-చీమకుర్తి

రామతీర్థం రిజర్వాయర్ ఆనకట్ట, ఒంగోలు బ్రాంచ్ కాలువ కట్టలపై జరుగుతున్న జంగిల్ క్లియరెన్స్ పనులను సాగర్ ఎస్ఈ వరలక్ష్మి పరిశీలించారు. ఎన్ఆర్ఐ, నల్లూరి ఫౌండేషన్ అధినేత నల్లూరి వెంకట శేషయ్య, కృష్ణ సాయి గ్రానైట్స్ వారి ఆధ్వర్యంలో ఈ పనులు జరుగుతున్నాయి. బుధవారం సాగర్ ఎస్ఇ వరలక్ష్మి పనులను పరిశీలించారు. దాతల సహకారంతో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆమె కొనియాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పుష్కలంగా నీరు అందిస్తున్నట్లు తెలిపారు. కాలువలకు నీటిని విడుదల చేసినట్లు తెలిపారు.

కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలి

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలని ప్రకాశం జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ బి.రమేష్ బ్యాంకు మేనేజర్లకు సూచించారు. గిద్దలూరు డీఆర్డీఏ వెలుగు కార్యాలయంలో బుధవారం వెలుగు ఏరియా కోఆర్డినేటర్ లక్ష్మారెడ్డి అధ్యక్షతన గిద్దలూరు, రాచర్ల, కొమరోలు మండలాల బ్యాంకు మేనేజర్లు, డిఆర్డిఏ వెలుగు సిబ్బందితో జాయింట్ బ్యాంకర్ల కమిటీ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎంలు నరేష్, రమేష్, వ్యవసాయశాఖ అధికారులు విజయభాస్కర్ రెడ్డి, రాజశ్రీ, ఎస్‌బీఐ, కెనరా, యూనియన్, ఏపీజి బ్యాంకుల మేనేజర్లు, వెలుగు సీసీలు పాల్గొన్నారు.

ట్రాక్టరు బైకు ఢీ: వ్యక్తి మృతి

మరొకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి- కొల్లూరు


మృతి చెందిన తేజ

ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ను బైకు ఢీకొన్న ఘటనలో ఒవ్యక్తి మృతిచెందాడు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యా యి. ఈ ఘటన మండల పరి ధిలోని తురకపాలెం గ్రామ సమీపంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... కొల్లి పర మండలం అన్నవరపు లంక గ్రామానికి చెందిన తోడేటి రవి ట్రాక్టర్ టక్కును వెడల్పుగా చేసి చీమతుమ్మ కర్రల లోడ్ తీసుకొని తురకపాలెం సమీపంలోని ఇటుక బట్టీపరిశ్రమకు వద్దకు వెళ్తున్నారు. అదే సమయంలో బైక్‌పై వస్తున్న తేజ, నాగరాజు ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను తప్పించబోయి చీకటిలో కనిపించక సైడ్ నున్న కర్రలను ఢీకొన్నారు. ఇద్దరు ఇద్దరి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కొమరాబత్తిన తేజ(22) మృతి చెందారు. తోకలవానిపాలెం గ్రామానికి చెందిన చిలక నాగరాజు కోమాలో ఉన్నారు. మృతుడు తేజకు 7 నెలల క్రితమే వివాహం అయ్యింది. ట్రాక్టర్ డ్రైవర్ లైట్లు డిమ్ కూడా కొట్టలేదని, అందువల్లే కర్రల లోడు కనిపించక పోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. కొల్లూరు ఎస్ఐ జి.ఏడుకొండలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎదురెదురుగా బైకులు ఢీ

ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

ద్విచక్ర వాహనాలు ఎదురుగా ఢీకొన్న ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన వెల్లటూరు సమీపంలోని కోటిపల్లి గ్రామం వద్ద బుధవారం చోటు చేసుకుంది. వెల్లటూరు గ్రామానికి చెందిన తుళ్లూరు గోపి వెల్లటూరు నుంచి కొల్లూరు వైపు వెళ్తున్నాడు. కోటిపల్లి గ్రామ సమీపంలోకి రాగానే అదే గ్రామానికి సంపత్ కుమార్ బైకుపై ఎదురుగా వస్తున్నాడు. ఘటనా స్థలం వద్ద బైకులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో గోపి, సంపత్ కుమార్ గాయపడ్డారు. క్షతగాత్రులను తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. భట్టిప్రోలు ఎస్ఐ శివయ్య ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.


కూలిన మిద్దెను చూపుతున్న బాధితులు

అర్ధరాత్రి కూలిన మిద్దె

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలో చాకలివారి వీధిలో బుధవారం తెల్లవారుజామున మిద్దె కూలడంతో మిద్దెలో నిద్రిస్తున్న బెల్లంకొండ రంగస్వామి, అంజలిలు శిథిలాల్లో ఇరుక్కుపోయారు. ఒక్కసారిగా పెద్ద శబ్దాలు రావడంతో చుట్టు ప్రక్కల వారు వచ్చి శిథిలాల నుంచి వారిని బయటకు తీశారు. ప్రాణాపాయం తప్పింది. పాత మట్టి మిద్దె ఒక్కసారి కూలిపోవడంతో ఇంట్లో సామాన్లు ధ్వంసం అయ్యాయి. దీంతో బంధువుల ఇళ్లలో తలదాచుకుంటున్నారు. రెవెన్యూ అధికారులు కూలిపోయిన మిద్దెను పరిశీలించి బాధితులతో మాట్లాడారు. ప్రభుత్వానికి నివేదిక పంపారు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి- కొండపి

కొండపి మండలంలోని పెరిదేపి, ముప్పరాజుపాలెం గ్రామాల మధ్యలో ఉన్న పొలాలలో పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో ఎస్ఐ ప్రేమ్‌కుమార్ తన సిబ్బందితో కలిసి దాడులు చేశారు. పేకాట ఆడుతున్న 5 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.83,900 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండల పరిధిలో ఎవరైనా అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతేకాకుండా అసాంఘీక కార్యకలాపాలు ఎవరైనా పాల్పడితే వెంటనే



ఆర్‌టిసి డిఎంకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

బస్సు సర్వీసులు నడపాలని వినతి

ప్రజాశక్తి - రేపల్లె

రేపల్లె ఆర్‌టిసి డిపో నుంచి దూర ప్రాంతాలకు బస్సు సర్వీసులు నడపాలని కోరుతూ రేపల్లె పట్టణ ఆదర్శ వేదిక ప్రతినిధులు డిపో మేనేజర్ సునీల్ కుమార్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వేదిక కన్వీనర్ వై. కిషోర్ బాబు మాట్లాడుతూ రేపల్లె డిపోలో కాలం చెల్లిన ఆర్డినరీ బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. అవి అనేక చోట్ల ఆగిపోతున్న పరిస్థితులు ఉన్నట్లు తెలిపారు. రేపల్లె - గుంటూరు, రేపల్లె - విజయవాడ కరకట్ట ఎక్స్‌ప్రెస్ సర్వీసులను మరింతగా పెంచి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. రేపల్లె డిపో నుంచి విశాఖపట్నం, ఏలూరు, రాజమండ్రి, ఒంగోలు, తిరుపతి లాంటి దూర ప్రాంతాలకు బస్సులు సర్వీసులను నడపాలని కోరారు. ఇతర డిపోల నుంచి రేపల్లె డిపోకు బస్సులు వచ్చి వెళ్లే విధంగా ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేదిక సభ్యులు కొడాలి ఆనందరావు, గుంటి సాంబశివరావు, మోహన్‌రావు, సాయి కష్ణమాచార్యులు, జవహర్ , కె. సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



డిఎల్‌పిఒను అభినందిస్తున్న కార్యాలయ సిబ్బంది

రేపల్లె డిఎల్‌పిఒగా శ్రీనివాసన్

ప్రజాశక్తి - చెరుకుపల్లి

రేపల్లె డిఎల్‌పిఒగా చెరుకుపల్లి ఇఒపిఆర్‌డి శ్రీనివాసన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివకూ ఇక్కడ డిపిఎల్‌ఒగా విధులు నిర్వహిస్తున్న అమర్తలూరు ఇఒపిఆర్‌డి గొట్టిపాటి నరసింహారావు ఇటీవల మతి చెందాడు. దీంతో ఆయన స్థానంలో చెరుకుపల్లి ఇఒపిఆర్‌డి శ్రీనివాసన్ డిఎల్‌పిఒగా బాధ్యలు స్వీకరించారు. డిఎల్‌పిఒగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసన్‌ను ఎంపిడిఒ షేక్ మహబూబ్ సుభాని, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ కార్యాలయ అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.



సిసిరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మల్లికార్జున్

సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి- భట్టిప్రోలు

భట్టిప్రోలు బీసీ కాలనీ నుంచి బస్టాండ్ వైపుకు రావడానికి వెల్లటూరు ఛానల్ కట్టపై నిర్మిస్తున్న సిసిరోడ్డు నిర్మాణానికి బీసీ సంఘం నాయకుడు బట్టు మల్లికార్జున్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఛానల్ కట్టపై సిసి రోడ్డు నిర్మించాలని మల్లికార్జున్ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు దష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే రహదారి నిర్మాణానికి ఉపాధి చట్టం నుంచి నిధులు మంజూరు చేశారు. కాలువ కట్టపై సిసి రోడ్డు నిర్మించడం పట్ల ఆ ప్రాంతవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ ఎఇ రామచంద్రరావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

దళిత,గిరిజనుల అభివృద్ధి దిశగా..

బడ్జెట్‌లో కేటాయింపులు జరగాలి

దళిత,గిరిజన బడ్జెట్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్

ప్రజాశక్తి-బాపట్ల

దళిత, గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుదల లక్ష్యంగా 2025-26 బడ్జెట్ కేటాయింపులు పెంచాలని దళిత,గిరిజన బడ్జెట్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవ కుమార్ కోరారు. జిల్లా బడ్జెట్ వాచ్ సమావేశం పట్టణంలో పుచ్చలపల్లి సుందరయ్య ప్రజాసంఘాల కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. సమావేశానికి జిల్లా కన్వీనర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దేవకుమార్ మాట్లాడుతూ దళిత, గిరిజనులకు జనాభా ప్రాతిపదిక నిధులను కేటాయిం చాలన్నారు. వాటిని దళిత, గిరిజనుల అభివద్ధికి వెచ్చించేందుకు ప్రజా సంఘాలు , ఎన్జీవోలు , రాజకీయ పార్టీలు కషి చేయాలని అన్నారు. కీలక రంగాలైన విద్య, వైద్యం ఉపాధి కల్పనకు ప్రభుత్వాలు ప్రాధాన్యత క్రమంలో నిధులు కేటాయించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలైలో ఇంటర్మీడియట్ లో అడ్మిషన్ కోసం 12, 000 సీట్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. సుమారు 30 వేల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటున్నారన్నారు. మరో 27,000 మంది విద్యార్థులు గురుకులాల్లో చదువుకునే అవకాశం ప్రతి ఏటా కోల్పోతున్నట్లు తెలిపారు. వీరిలో బాలికలు డ్రాప్ అవుట్స్‌గా నిలిచిపోతున్నారన్నారు. ప్రభుత్వం ఈ అంశాలను దష్టిలో ఉంచుకొని ప్రతి ఏటా 20 కొత్త గురుకుల పాఠశాల నిర్మించి వాటికి అవసరమైన బడ్జెట్ ను కేటాయించాలన్నారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు సిహెచ్.గంగయ్య మాట్లాడుతూ దళితులు పెద్ద సంఖ్యలో కౌలు రైతులుగా మారినట్లు తెలిపారు. వారిని గుర్తించి కౌలు రైతుల గుర్తింపు కార్డులు అందజేయాలన్నారు.



మాట్లాడుతున్న దేవకుమార్

ప్రభుత్వ సంక్షేమ పథకాలలో వారి కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు తీరును ఎస్‌సిఆర్‌డి 20-21 నివేదికను పరిశీలిస్తే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా రెండుసార్లు జనవరి , జూలై నెలలో ముఖ్యమంత్రి అధ్యక్షతన సమావేశం నిర్వహించాలని కోరారు. బహుజన సమాజ్ పార్టీ నాయకుడు కాగిత కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎస్‌సి,ఎస్‌టిలు అనేక గ్రామాలలో స్మశాన వాటికలకు స్థలాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. వారికి శ్మశాన వాటికలకు స్థలాలు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది దగ్గు మళ్ళ కిరణ్, దళిత గిరిజన బడ్జెట్ వాచ్ జిల్లా చైర్మన్ దేవరపల్లి డేవిడ్ రాజు, బీఎస్పీ నాయకుడు జి. రాజారావు, జై భీమ్ రావు భారత్ పార్టీ నాయకులు గోవా రమేష్ రంజి, పర్రె కోటయ్య, కె.వినయ్ రాజు, గిరిజన నాయకులు దేవరకొండ రాము, డిబిఆర్‌సి ఏరియా కోఆర్డినేటర్లు నూతలపాటి శ్రీ లత , వి.భగవాన్ దాస్ , వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పర్యాటకులకు భద్రత కల్పించాలి

ప్రజాశక్తి - చీరాల

ఆహ్లాదకర వాతావరణం కోసం తీర ప్రాంతానికి వచ్చి రిసార్ట్‌లలో బసచేసే పర్యాట కులకు రిసార్ట్‌ల యాజ మాన్యమే భద్రతను కల్పిం చాలని డి ఎస్ పి మహ్మద్ మోయిన్ తెలిపారు.



మాట్లాడుతున్న డిఎస్‌పి మోయిన్

రిసార్ట్‌ల యాజమాన్యంతో స్థానిక ఆలా బీచ్ రిసార్ట్‌లో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ పర్యటకుల భద్రత కోసం రిసార్ట్‌ల నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రిసార్ట్‌ల్లో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చట్టపరమైన సూచన లను పాటించాలన్నారు. రిసార్ట్‌లకు వచ్చే పర్యాటకుల భద్రత కోసం తగు జాగ్రత్తలు తీసకోవాలన్నారు. రిసార్ట్‌కు వచ్చిన వారి పేరు వివరాలు జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. అనంతరం పలు అంశాల గురించి నిర్వాహకులతో చర్చించారు. ఈ సమావేశంలో రూరల్ సిఐ శేషగిరిరావు, ఈపురుపాలెం ఎస్‌ఐ చంద్రశేఖర్ వేటపాలెం ఎస్‌ఐ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఐవి నిర్మూలన అందరి బాధ్యత

ప్రజాశక్తి - చీరాల

హెచ్‌ఐవి నిర్మూలనను అందరూ తమ బాధ్యతగా తీసుకోవాలని డాక్టర్ సాల్మన్ తెలిపారు. షాడోస్ సాల్మన్ హాస్పిటల్ ఆవరణలో ప్రివెన్షన్ ఆఫ్ ఎయిడ్స్ అండ్ ట్రాఫికింగ్ ఈనెల 10,11,12 తేదీల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాల్మన్ మాట్లాడుతూ హెచ్‌ఐవి నిర్మూలన గ్రామస్థాయిలో కార్యకర్తలు బాధ్యతగా తీసుకొని ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. సమాజంలో హెచ్‌ఐవి గురించి ఇప్పుడిప్పుడే అవగాహన పెరుగుతుందన్నారు. రిసోర్స్ పర్సన్ డాక్టర్ జీవా మాట్లాడుతూ యువత డ్రగ్స్ కు బానిసలు కారాదని తెలిపారు. డ్రగ్స్‌కు బానిస కావడం వల్ల హెచ్‌ఐవి, హ్యూమన్ ట్రాఫికింగ్ జరగటానికి కారణం అవుతుందన్నారు. రాజా సాల్మన్ షాడోస్ మాట్లాడుతూ హ్యూమన్ ట్రాఫికింగ్ నిర్మూలన కోసం కార్యకర్తలు కషి చేయాలన్నారు. మానవ అక్రమ రవాణ నివారణకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థాయి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ సాల్మన్

హాస్టళ్ల సమస్యల పరిష్కారానికి కృషి : మంత్రి

ప్రజాశక్తి- సంతమాగులూరు

వైసీపీ ప్రభుత్వ హయాంలో అధ్వాన స్థితికి చేరిన సంతమాగులూరులో ఎస్‌సి వసతి గృహాల భవనాలను కూటమి ప్రభుత్వ హయాంలో రూ.45 లక్షల నిధులతో ఆధునీకరించినట్లు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. మరమ్మతులు పూర్తయిన ఎస్‌సి హాస్టల్ భవనాలను బుధవారం పరిశీలించారు. అనంతరం ఎస్‌సి హాస్టల్, బీసీ హాస్టల్ లోని విద్యార్థుల సంఖ్యను బీసీ హాస్టల్ వార్డెన్ యలగాల చెన్నకేశవులు ను అడిగి తెలుసుకున్నారు. ఎస్‌సి హాస్టల్లో 45 మంది, బీసీ హాస్టల్‌లో 52 మంది విద్యార్థులు ఉన్నట్లు చెన్నకేశవులు మంత్రికి వివరించారు. బీసీ హాస్టల్‌లోనూ చిన్న చిన్న మరమ్మతులు ఉన్నట్లు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ ఏడాది జూన్ 12 కల్లా మరమ్మతులు పూర్తి చేయిస్తామని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. హాస్టళ్లల్లోని వసతులకు తగ్గట్టుగా విద్యార్థుల సంఖ్యను పెంచాలని వార్డెన్‌కు మంత్రి సూచించారు. అనంతరం ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ వైసిపి హయాంలో 30 మంది విద్యార్థులకే పరిమితమైన ఎస్‌సి వసతి గహాలు నేడు టిడిపి హయాంలో 170 మందితో కళకళ లాడుతున్నాయన్నారు. గత వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఎస్సీ ఎస్టీ హాస్టళ్ళు శిథిలావస్థకు చేరాయన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

జగన్మోహన్ రెడ్డి ప్రచార ఆర్భాటం తప్ప ప్రభుత్వ వసతి గహాల గురించి పట్టించుకోలేదన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల చదువుకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా హాస్టళ్ల నిర్వహణ చేపడుతున్నట్లు మంత్రి రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి పుచ్చకాయల నాగేశ్వరరావు, తహాశీల్దారు కె. రవిబాబు, ఎంపిడిఒ జ్యోతిర్మయి, పంచాయతీరాజ్ డిఇ రామ్మోహన్‌రావు, ఎఇ నాగేశ్వరరావు, హుస్సేన్, నాయకులు తేలప్రోలు రమేష్, చేవూరి వాసు రెడ్డి, అట్లా పెద్ద వెంకటరెడ్డి, చింతా శ్రీధర్ బాబు, మాజీ ఎంపీపీ సన్నెబోయిన ఏడుకొండలు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎస్. గురుయాదవ్, వేముల లక్ష్మయ్య, పసుపులేటి కోటేశ్వరరావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 5
గురువారం 13 ఫిబ్రవరి 2025

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామల

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ప్రజాసమస్యలు పరిష్కారంలో అధికార పార్టీ విఫలమైందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆరే శ్యామల విమర్శించారు. బుధవారం ఒంగోలు వచ్చిన ఆమె వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం అన్ని విధాలా పాలనలో వైఫల్యం చెందిందని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధరలు రావడం లేదని పేర్కొన్నారు. విద్యార్థులకు ఫీజులు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నిలబెట్టుకోలేదని విమర్శించారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని చెప్పారు. అభివద్ధి, సంక్షేమం



శ్యామలకు స్వాగతం పలుకుతున్న వైసిపి నేతలు

జగన్మోహన్‌రెడ్డి వల్లనే సాధ్యమని పేర్కొన్నారు. మళ్లీ జగన్మోహన్‌రెడ్డి పాలన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని వివరించారు. ఒంగోలు వచ్చిన శ్యామలకు పలువురు మహిళా నేతలు, పార్టీ నాయకులు స్వాగతం పలికారు.

జగన్‌ను కలిసిన చుండూరి

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

వైసిపి అధినేత వైయస్. జగన్ మోహన్ రెడ్డిని తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ఒంగోలు అసెంబ్లీ సమన్యయకర్త చుండూరి రవిబాబు



జగన్‌ను కలిసిన రవి

బుధవారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజక వర్గంలో ఉన్న అన్ని వర్గాల రాజకీయ నాయకుల పనితీరు, ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను గురించి అడిగి తెలుసుకున్నారు.



అఖిలను సత్కరిస్తున్న చైర్మన్ శివారెడ్డి

జెఇఇ మెయిన్స్‌లో 'అఖిల' ప్రతిభ

ప్రజాశక్తి-మార్కాపురం

తాజాగా విడుదలైన జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో మార్కాపురం పట్టణంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థిని యేర్వ అఖిల సత్తా చాటారు. 93.45 శాతం మార్కులతో ప్రతిభను కనబరిచారు. ఈ విషయాన్ని ఆ కళాశాల ప్రిన్సిపల్ అడుగుల మోహన్ గురువారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆ కళాశాలలో సత్తా చాటిన అఖిలను ఆ కళాశాల చైర్మన్ గొలమారి శివారెడ్డి శాలువాతో సత్కరించారు.

14న రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఈ నెల 14న కరవదిలో రాష్ట్రస్థాయి స్త్రీ, పురుషుల వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సిరిగిరి రంగారావు తెలిపారు. పోలవరపు రంగయ్య రత్నమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం నేతృత్వంలో కీర్తిశేషులు, పూర్వ ప్రధానోపాధ్యాయులు సూరిగుచ్చి హనుమంతరావు జ్ఞాపకార్థం నిర్వహించే ఈ పోటీలను ఒంగోలు ఒకటవ అదనపు జిల్లా న్యాయమూర్తి అమ్మన్న రాజా, జిల్లా అదనపు న్యాయమూర్తి రాజా వెంకటాద్రి ప్రారంభిస్తారని తెలిపారు. ఈ పోటీలను జయప్రదం చేయాలని కోరారు.

జెఈఈ మెయిన్స్‌లో

'శ్రీ సరస్వతి' విజయభేరి

- ముగ్గురికి 98 శాతానికి పైగా టాప్ పర్సంటైల్
- విద్యాసంస్థల చైర్మన్ ఏవి.రమణారెడ్డి వెల్లడి



విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జెఈఈ మెయిన్స్ 2025 పరీక్ష ఫలితాల్లో శ్రీ సరస్వతి విద్యాసంస్థల విద్యార్థులు 98కి పైగా టాప్ పర్సంటైల్ సాధించారు. ఇందులో ముగ్గురు విద్యార్థులు అత్యధిక పర్సంటైల్ సాధించి శ్రీ సరస్వతీ విద్యా సంస్థల ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటారు. ఈ సందర్భంగా శ్రీ సరస్వతి డిగ్రీ కాలేజీలో బుధవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో చైర్మన్ ఏవి రమణారెడ్డి మాట్లాడారు. జెఈఈ మెయిన్స్ సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించి అఖిల భారత స్థాయిలో ప్రకాశం జిల్లా మరో సారి చరిత్ర సష్టించిందన్నారు. తమ విద్యార్థులు అత్యుత్తమ పర్సెంటైల్ సాధించటం సంతోషాన్ని కలిగించిందన్నారు. అత్యత్తమ పర్సంటైల్ సాధించిన విద్యార్థులు కె.లోక్ క్రిటి 98.82 శాతం టాప్ పర్సెంటైల్, కె.గుణశేఖర్ రెడ్డి 98.71, ఎం ఇంద్ర 98.06 పర్సంటైల్‌తో జిల్లా మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచారన్నారు. బి.రిత్విక్ 96.56 శాతం పర్సంటైల్, జి.ఎనుష్ రాయ్ 98.1, కె రథసారథి 98.09, వి.పవన్ కళ్యాణ్ 95.37 పర్సంటైల్ సాధించారన్నారు మ్యాథ్స్‌లో 99.36 శాతం పర్సంటైల్, ఫిజిక్స్ లో 99.02 , కెమిస్ట్రీ లో 98.18 శాతం పర్సంటైల్ విద్యార్థులు సాధించారని చెప్పారు. ప్రకాశం జిల్లాలో జిల్లా మొదటి స్థానంతో పాటు టాప్ 10 స్థానాలను సరస్వతి విద్యార్థులు సాధించడం అకాడమిక్ ప్రోగ్రాం పటిష్టతకు నిదర్శనమన్నారు. 90 శాతం పర్సంటైల్ పైగా 20 మంది, 85 శాతం పైగా 30 మంది, 80 శాతం పైగా పర్సంటైల్ 56 మంది సాధించారన్నారు. త్వరలో జరగనున్న జెఈఈ అడ్వాన్స్ 2025కు 161 మంది అర్హత సాధించారన్నారు. అఖిల భారతస్థాయిలో శ్రీ సరస్వతి విద్యాసంస్థలకు గుర్తింపు తీసుకురావడానికి సహకరించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఫలితాలు సాధించిన కృషి చేసిన డైరెక్టర్లు అధ్యాపకులు, అధ్యాపకేత్ర సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర ఫలితాలలో తమ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారని, రానున్న కాలంలో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. జెఈఈ మెయిన్స్ విజయం సాధించిన విద్యార్థులకు స్వీట్లు తినిపించి పుష్పగుచ్చాలు అందజేసి అభినందించారు. సమావేశంలో శ్రీ సరస్వతి విద్యాసంస్థల డైరెక్టర్లు ఏ గణేష్‌రెడ్డి, ఏ.గంగాశంకర్‌రెడ్డి, సిఈఓ ఎన్‌వి సురేష్, డీన్స్, ప్రిన్సిపల్స్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

వసతిగృహాలకు స్టేషనరీ పంపిణీ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

జిల్లాలోని సాంఘిక సంక్షేమ హాస్టళ్ళకు స్టేషనరీ పంపిణీ చేసినట్లు సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్.లక్ష్మానాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకాశం జిల్లాలోని ఏడు సహాయ సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయాల పరిధిలో 58 ప్రీ మెట్రిక్ హాస్టళ్ళలో అభ్యసిస్తున్న 5,729 విద్యార్థులకు ఈ స్టేషనరీ పంపిణీ గావించినట్లు పేర్కొన్నారు. జిల్లాలోని 75 సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌లో అభ్యసిస్తున్న విద్యార్థులకు టవల్స్ పంపిణీ చేసినట్లు ఆయన వివరించారు.

ఆధ్యాత్మిక యాత్రలకు పెద్దపీట

కుంభమేళా యాత్ర బస్సును ప్రారంభించిన చైర్మన్ నూకసాని

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఆధ్యాత్మిక యాత్రలకు ఆంధ్రప్రదేశ్ టూరిజం ప్రత్యేక ప్యాకేజీ ఏర్పాటు చేసినట్లు ఏపి టూరిజం కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ తెలిపారు. కుంభామేళాకు యాత్రికులతో వెళుతున్న బస్సును బుధవారం హెూటల్ సరోవర్ వద్ద ఎపి టూరిజం కార్పొరేషన్ చైర్మన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నూకసాని బాలాజి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ టూరిజం అభివద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలు ఆలయాలకు పర్యాటకులు, భక్తులు సందర్శించే విధంగా కొత్త టూరిజం ప్యాకేజీలు సిద్ధం చేస్తున్నామన్నారు. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ సలహాలు సూచన మేరకు ఆంధ్రప్రదేశ్ టూరిజం కార్పొరేషన్ అనేక కొత్త టూర్ ప్యాకేజీలు రానున్న వేసవికాలంలో ఏర్పాటు చేసి పర్యాటకుల్ని ఆకర్షిస్తామన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ ప్రయాగరాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో పాల్గొనే యాత్రికుల సౌకర్యం కోసం ఆంధ్రప్రదేశ్ టూరిజం కార్పొరేషన్ రెండు ఏసి బస్‌లను ఏర్పాటు చేసిందన్నారు. మొదటి బస్సు నెల్లూరు నుండి ఒంగోలు విజయవాడ మీదగా రాజమండ్రి, విశాఖపట్నం, ఒడిశా నుండి ఉత్తర్‌ప్రదేశ్‌లోని కాశీ, ప్రయాగరాజ్, ఇతర తీర్థ యాత్ర దేవాలయాలకు భక్తులను తీసుకెళుతుందన్నారు కార్యక్రమంలో ఏపీ టూరిజం కార్పొరేషన్ ట్రాన్స్‌పోర్ట్ జనరల్ మేనేజర్ శశిధర్, టూరిజం డివిజనల్ మేనేజర్ శ్రీనివాసరావు, టూరిజం సిఆర్‌ఎం టీవిఎస్ ప్రసాద్, టూరిజం పిఆర్‌ఓ వై.రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.



బస్సును ప్రారంభిస్తున్న నూకసాని బాలాజీ

బత్తులవారికుంటను

మంచినీటి చెరువుగా మార్చాలి..

సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఒంగోలు కార్పొరేషన్ 16వ డివిజన్ బత్తులవారికుంటను మంచినీటి చెరువుగా మార్చాలని సిపిఎం డిమాండ్ చేసింది. బుధవారం జరిగిన బాలాజీనగర్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పార్టీ నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు మాట్లాడారు. గతంలో బత్తులవారికుంట ఈ ప్రాంత ప్రజల దాహార్తిని తీర్చేదని గుర్తుచేశారు. ఇక్కడ ఎస్సీ, ఎస్టీలు ఎక్కువ మంది నివసిస్తున్నారని, వీరంతా ఇళ్లల్లో పాలిష్ పని చేసుకుని రోజువారీ కూలితో బతికే నిరుపేదలుగా పేర్కొన్నారు. తాగునీటి సరఫరా సౌకర్యం లేని కారణంగా వారానికి ఒకసారి కార్పొరేషన్ ద్వారా పంపిణీ చేస్తున్న ఒక్క ట్యాంకర్ ఈ ప్రాంత ప్రజల దాహార్తిని నింపడం లేదన్నారు. ఈ కారణంగా స్థానికులు తాగునీటి కోసం ఇక్కట్లు పడుతున్నారని పేర్కొన్నారు. బత్తులవారికుంట వర్షపు నీరు వ్యర్థాలతో నిండిపోయి ఉందని, ఈ కుంటను అభివద్ధి పరచి మంచినీటితో నింపితే తాగునీటి సమస్య కొంతవరకు పరిష్కారం అవుతుందని పేర్కొన్నారు. శాశ్వత ప్రాతిపదికన చెరువును అభివృద్ధి పరిచి మంచినీటి చెరువుగా మార్చాలని డిమాండ్ చేశారు. చెరువు కట్టను వాకింగ్ ట్రాక్‌గా అభివృద్ధి పరచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

15న వికలాంగులకు ప్రత్యేక గ్రీవెన్స్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్



అర్చన

జిల్లాలోని వికలాంగులకు ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం ఈ నెల 15న ఒంగోలు కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి.అర్చన బుధవారం తెలిపారు. 15న మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ గ్రీవెన్స్ ఉంటుందన్నారు. ఈ గ్రీవెన్స్‌లో వికలాంగులకు సంబంధించిన అన్ని సమస్యలపై అర్జీలు ఇవ్వవచ్చన్నారు. కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించే ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులందరూ హాజరవుతారని తెలిపారు. జిల్లాలోని వికలాంగులు తమ సమస్యల పరిష్కారానికి ఈ వేదికను ఉపయోగించుకోవాలని కోరారు.

ఆవులను యజమానులే సంరక్షించుకోవాలి

- వీధుల్లోకి వదిలేస్తే కేసులు తప్పవని అధికారుల హెచ్చరిక
- సంచరించే ఆవులను గోశాలకు తరలింపు
- తాత్కాలిక గోశాల ఏర్పాటు



గోశాలకు ఆవులను తరలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలో వాహనాల రాకపోకలు, జనం రద్దీతో ఇబ్బందులు ఎలాగూ తప్పడం లేదు. ఇటీవల కాలంలో ఆవుల సంచారం తోడైంది. దీంతో పట్టణంలో వాహనాల రాకపోకలు సాగించాలంటే ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోంది. ఆవులు సంచారం అంతా రహదారులపై జరిగిపోతుండటంతో ప్రజలకు పెద్ద తలనొప్పిగా మారింది. ఇకపై అలాంటి అసౌకర్యానికి తావులేకుండా మున్సిపల్-పోలీస్ అధికారులు చర్యలకు శ్రీకారం చుట్టారు.

మార్కాపురం పట్టణం విస్తరించింది. రేపో మాపో జిల్లా కేంద్రం కాబోతోంది. ట్రాఫిక్ పెరిగింది. ఇటీవలే వన్-వే కోసం చేపట్టిన చర్యలు ప్రయోజనం కలిగించింది. కొంత మేర ట్రాఫిక్ సమస్య తగ్గింది. పూర్తి స్థాయిలో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపేందుకు మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు, మార్కాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.సుబ్బారావు సంయుక్తంగా స్పందించారు. పట్టణంలోని వీధుల్లో సంచరించే ఆవులన్నీ యజమానులకు చెందినవే. ఆవులు కూడా రాత్రికి యజమానుల ఇళ్లకు చేరడం... ఉదయం యధావిధిగా రహదారులపై రావడం జరుగుతోంది. కూరగాయల మార్కెట్ ప్రాంతంలో ఆవుల సంచారంతో మరింత ఇబ్బందులు పడుతున్నారు. అక్కడ వ్యర్థ కూరగాయలు వాటికి ఆహారంగా అందుబాటులో ఉండటంతో ఆవుల గుంపు ఉంటోంది. రహదారుల్లో సంచరించే సమయంలో ఒకదాన్ని మరొకటి పొడుచుకోవడం జరుగుతోంది. అకస్మాత్తుగా అలాంటి ఘటనలు జరిగిపోతుండటంతో వాహన చోదకులు, పాదాచారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అనేక ప్రమాదాలు జరిగాయి. ఆవులు కూడా రహదారులపై పడుకోవడంతో అక్కడక్కడా వాహనాలు తగిలి ప్రమాదానికి గురవుతున్నాయి.

ప్రజలకు ఇకపై ఆవులతో ఇబ్బందులు లేకుండా మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు తాత్కాలిక గోశాలను మున్సిపల్ కార్యాలయం వెనుక భాగంలోని వాటర్ ట్యాంక్ ప్రదేశంలో ఏర్పాటు చేశారు. అక్కడ తొలిన ఆవులకు మేత, నీరు అందుబాటులో ఉంచారు. రహదారులపై సంచరించే ఆవులను గోశాలకు తరలించేందుకు సిబ్బందిని నియమించారు. పోలీస్‌లు కూడా రహదారులపై సంచిరించే ఆవులు ఎవరివనే కోణంలో తెలుసుకుంటున్నారు. యజమానులపై కేసులు పెట్టేందుకు పోలీసులు సిద్ధం అవుతున్నారు. ఇదే విధంగా పోలీసులు, మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తే రాబోవు కాలంలో రహదారులపై ఆవుల సంచారం తగ్గనుంది. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తొలగనున్నాయి.

తగ్గిన వరి దిగుబడి

• పెట్టుబడి కూడా రావడం లేదని ఆవేదన • ఎకరాకు రూ.10వేల చొప్పున ప్రభుత్వం సహాయం చేయాలని అభ్యర్థన • గిట్టుబాటు ధర ఇవ్వాలని డిమాండ్


వరి ధాన్యాన్ని కాటా వేస్తున్న రైతు కొడమెల నారాయణ

ప్రజాశక్తి-దర్శి

ఈ ఏడాది సాగర్‌కు పుష్కలంగా నీరు రావడంతో గతేడాది వరి నాటకుండా ఉన్న రైతులు ఈ సంవత్సరం మండలంలో దాదాపుగా 20వేల ఎకరాల్లో వరి నాటారు. సాగరు నీరు ఆగస్టులో విడుదలైనప్పటి నుండి ఇప్పటి వరకు నిరాటకంగా విడుదల చేస్తున్నారు. ఈ సంవత్సరం కృష్ణానది నీటి ప్రవాహం సాగర్ ప్రాజెక్టుకు రావడంతో ఏడుసార్లు గేట్లు ఎత్తివేసి నీటిని కాలువలకు వదిలారు. రైతులు సంతోషపడి ఎకరానికి రూ.40వేలు పెట్టుబడులు పెట్టి వరి నాటారు. కొంత మంది ఎకరం రూ.10వేల లెక్కన కౌలుకు తీసుకొని కూడా వరి నాటారు. ఈ సందర్భంగా దమ్ము, నాటు కలుపు, ఎరువు మందులు, పురుగు మందులు, కోత, కొట్టుడు కలిపి దాదాపుగా ఒక ఎకరానికి రూ.40వేల పెట్టుబడి పెట్టినట్లు మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన రైతులు బాదం బక్కిరెడ్డి, చిన్నిరెడ్డి తెలిపారు. ఏడాది బాదం బక్కిరెడ్డి 15 ఎకరాలు వరి నాటినట్లు తెలిపారు. అందులో పది ఎకరాలు కౌవులుకు తీసుకొని నాటినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముందుగా నాటింది 20బస్తాలు మాత్రమే దిగుబడి వచ్చినట్లు తెలిపారు. కొంత పొలంలో 18 నుండి 25 బస్తాల్లోపు మాత్రమే పండినట్లు తెలిపారు. 15 ఎకరాలు పూర్తిగా కోస్తే 300 బస్తాలు కూడా కావట్లేదని తెలిపారు. 1010 రకం 75కిలో బస్తా రూ.1470, బిపిటి రకం 75కిలోల బస్తా రూ.1570 అమ్ముతున్నట్లు తెలి పారు. ఆ లెక్క ప్రకారం 300 బస్తాలు కలిపి మొత్తం అమ్మి తే రూ.5లక్షలుకు మించి రావని తెలిపారు. పెట్టుబడి ఎకరానికి రూ.40వేల లెక్కన సరాసరిన రూ.6లక్షలు పెట్టుబడి అయినట్లు తెలిపారు. వరి నాటినందుకు రూ.లక్ష నష్టం వచ్చినట్లు తెలిపారు. అయితే కౌలు కూడా చెల్లించాల్సి ఉండగా వరి నాటినందుకు ఏడాది రూ.1.50 లక్షల నష్టం వచ్చినట్లు తెలిపారు. మరో రైతు చిన్నిరెడ్డి కూడా 10ఎకరాలు వరి నాటామని తెలిపారు. దాదాపుగా అన్నీ కలిపి రూ.4లక్షలు పెట్టుబడి అయిందన్నారు. దిగు బడులు తగ్గినందువలన దాదాపు రూ.లక్ష నష్టం వస్తుం దని ఆవేదన వ్యక్తం చేశారు. రామచంద్రపురానికి చెందిన మరొక రైతు కొడమెల నారాయణ మాట్లాడుతూ తనకు 25 బస్తాలు లెక్కన పండినట్లు తెలిపారు. ఆయన సాగు చేసిన 5 ఎకరాలకు కలిపి రూ.2లక్షలు పెట్టుబడి అయిద ని తెలిపారు. పండిన పంట పెట్టుబడికి సరిపోదని ఆవేద న వ్యక్తం చేశారు. కూలీ రేట్లు పెరగడంతో తాము వరి పంటను మిషన్‌తో కోపిస్తున్నట్లు దర్శికి చెందిన వెంకటే శ్వర్లు అనే రైతు ఆవేదన వ్యక్తం చేశారు. వరి పంటను మిష న్‌తో కొస్తే కొంత నష్టం వస్తుందని తెలిపారు. అయినా మనుషులు రానందువలన మిషన్‌తో కోస్తున్నట్లు తెలిపా రు. తనకు కూడా ఎకరానికి 30 బస్తాలుకు మించి కావని, పెద్దగా లాభసాటిగా లేదన్నారు. గతేడాది ఇదే చేనును కందివేస్తే ఎకరానికి 6 క్వింటాళ్ళు అయ్యాయని, రూ.30 వేలు మిగిలినట్లు తెలిపారు. ఈ ఏడాది పంట దిగుబడులు తగ్గినందు వలన వరిలో లాభసాటిగా లేదని పేర్కొన్నారు. ఈ విధంగా రైతులు వరి సాగు చేసి నష్టపోయినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పెట్టుబడి సాయంగా గతంలో రూ.13500 ఇచ్చారని, ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.2వేలు మాత్రమే అకౌంట్లో పడ్డాయని తెలిపారు. ఎకరానికి రూ.10వేల నుండి రూ.15వేల చొప్పున పెట్టుబడి సాయం రైతుల అకౌంట్‌లో వేస్తే రైతులు కొంత కోలుకునే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం స్పందించి పండిన పంటకు దిగుబడులు రానందున నష్టపరిహారం ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.


మిషన్‌తో వరి కోస్తున్న రైతులు


వరిలో నష్టమేనని వాపోతున్న రైతులు బక్కిరెడ్డి, చిన్నిరెడ్డి


బుక్కాపురంలో రీ సర్వే రికార్డులు పరిశీలిస్తున్న బృందం

పకడ్బందీగా భూముల రీసర్వే

ప్రజాశక్తి-దర్శి

మండలంలోని బుక్కాపురం రెవిన్యూ గ్రామంలో ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టును ఏర్పాటు చేసి రీసర్వే చేస్తున్నట్లు ఆర్ఐ పి శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని బండివెలిగండ్ల సచివాలయంలో రీ సర్వే బృందం క్షేత్రస్థాయిలో పొలాలను పరిశీలించారు. అనంతరం సర్వే పుస్తకాల ఆధారంగా పగడ్బందీగా రీ సర్వేని చేస్తున్నట్లు తెలిపారు. ఈ పైలెట్ ప్రాజెక్టు పరిధిలో బండివెళ్లగండ్ల, గంగపాలెం, కట్టసింగన్నపాలెం, ఆరెవళ్లపాడుకు చెందిన గ్రామాల రైతుల పొలాలను సర్వే చేస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వే బృందంలో విఆర్‌ఓలు శ్రీను, సుధాకర్, నాసరయ్య, భాష, మీరా, శివారెడ్డి, నవీన్, నాగేంద్రబాబు ఉన్నారు.


వెట్టి చాకిరిని నిర్మూలిచాలన్నఆ అధికారులు

వెట్టిచాకిరీ విధానాన్ని నిర్మూలిద్దాం

ప్రజాశక్తి-తాళ్ళూరు

కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఏరియా కోఆర్డినేటర్ తప్పెట డేవిడ్ అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో వెట్టి చాకిరి వ్యతిరేక నిర్మూలన దినోత్సవం అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. వెట్టిచాకిరి విధానం, మానవ అక్రమ రవాణా నిరోధించాలని, మొబైల్ వ్యాన్ ద్వారా ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లకుండా ఉపాధి, స్వేచ్ఛ, ప్రయాణించే హక్కు, కనీస వేతనం పొందే హక్కు, తమ వస్తువులు, సేవలను మార్కెట్ విలువకు విక్రయించే హక్కుల పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ దారా హనుమంతరావు, తహశీల్దార్ జె ఇమ్మానియేల్‌రాజు, ఎంఇఓ సుబ్బయ్య, ఎఎస్ఐ మోహన్‌రావు, పంచాయతీ సెక్రెటరీ ఐవి రమణారెడ్డి, అంగన్‌వాడి సిబ్బంది పాల్గొన్నారు.



నిందితుడైన మరియదాసును అరెస్టు చేసిన పోలీసులు

హత్య కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి - దొనకొండ

తండ్రిని హత్య చేసిన కేసులో నిందితుడైన కొడును త్రిపురాంతకం సీఐ హస్సాన్ ఆధ్వర్యంలో బుధవారం అరెస్టు చేసి దర్శి కోర్టులో హాజరు పర్చినట్లు తెలిపారు. మండలంలోని ఇండ్లచెరువు గ్రామంలో తండ్రి పైడిపోగు యేసు గాఢనిద్రలో ఉండగా అతని రెండవ కుమారుడైన మరియదాసు ధారుణంగా హత్య చేసిన సంఘటన తెలిసిందే. ఆ హత్య కేసులో నిందితుడైన మరియదాసును అరెస్టు చేసి పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు సిఐ హస్సాన్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ త్యాగరాజు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఎడ్ల పోటీల్లో సత్తా చాటిన 'నంద్యాల'

ప్రజాశక్తి - సిఎస్ పురం రూరల్

మండలంలోని అయ్యలూరివారిపల్లిలో బుధవారం ఎడ్ల పోటీలు నిర్వహించారు. పోటీల్లో నంద్యాల జిల్లా ఎడ్లు సత్తా చాటి ప్రథమ స్థానంలో నిలిచాయి. రాష్ట్రస్థాయిలో ఎడ్ల బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ పోటీల్లో నంద్యాల జిల్లా సిరివెళ్ల మండలం గుంపమాన్ దీన్నె గ్రామానికి చెందిన కుందురు రాంభూపాల్‌రెడ్డి ఎడ్లు 2101 దూరం లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. కడప జిల్లా మైదుకూరుకు చెందిన కుర్రా వెంకటేష్ యాదవ్ ఎడ్లు 1956 అడుగుల దూరంలాగి ద్వితీయ స్థానం, కుందురు రాంభూపాల్‌రెడ్డికి చెందిన రెండవ జత ఎడ్లు 1950 అడుగులతో తృతీయ స్థానం, నంద్యాల జిల్లా గుడివేముల మండలం పెసరవాయి గ్రామానికి చెందిన సయ్యద్ కలాం భాష ఎడ్లు 1650 అడుగులతో 4వ స్థానం, మార్కాపురం మండలం బొడిచర్ల గ్రామానికి చెందిన తిండి నక్షత్రారెడ్డి ఎడ్లు 1564 అడుగులతో 5వ స్థానం, రాచర్ల మండలం జెపి చెరువు గ్రామానికి చెందిన బొర్రా రవితేజ ఎడ్లు 1356 అడుగులతో 6వ స్థానం, బేస్తవారిపేట మండలం జెసి అగ్రహారం గ్రామానికి చెందిన లక్కు మునీశ్వర ఎడ్లు 1200 అడుగులతో 7వ స్థానంలో నిలిచాయి. వీరికి దేవస్థానం కమిటీ సహకారంతో ప్రథమ బహుమతి రూ.1,01,116, ద్వితీయ బహుమతి రూ.70,116, తృతీయ బహుమతి రూ.50,116, 4వ బహుమతి రూ.30,116, 5వ బహుమతి రూ.20,116 నగదును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, ముత్యాల సుబ్బారెడ్డి, ఎస్‌సి మాలకొండయ్య, పాలుగుల్ల మోహన్‌రెడ్డి, సమ్మన రమణయ్య, జనసేన నాయకుడు సమ్మన తిరుపతయ్య పాల్గొన్నారు.

సిఎస్ పురం : మండలంలోని అయ్యలూరివారిపల్లెలో నూతనంగా నిర్మించిన శ్రీలక్ష్మి గణపతి శిలా విగ్రహ ప్రతిష్టకు కనిగిరి మాజీ శాసన సభ్యులు కదిరి బాబురావు హాజరయ్యారు. ఆయనను ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ముత్యాల నారాయణరెడ్డి, వైస్ ఎంపిపి భూమిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ మునగల నారాయణరెడ్డి, ముత్యాల రమణారెడ్డి, జి రమణారెడ్డి, జి తిరుమల కొండారెడ్డి, పెద్దిరెడ్డి రామిరెడ్డి, పాలగుళ్ళ మోహన్‌రెడ్డి, నారాయణరెడ్డి, ఎస్ శివారెడ్డి, పట్నం తిరుపతయ్య పాల్గొన్నారు.


ఎడ్ల యజమానులకు బహుమతులు ఇస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర

రక్తదానం ప్రాణదానంతో సమానం

ప్రజాశక్తి - కనిగిరి

మండలంలోని అజీస్‌పురం గ్రామానికి చెందిన దేవరాల నాగేశ్వరావు 3వ వర్ధంతి సందర్భంగా బుధ వారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిం చారు. ఈ సందర్భం గా రక్తదానం శిభిరం నిర్వహించారు. యేరువారిపల్లి సర్పంచ్ దమ్ము వెంకటయ్య రక్తదానం చేశారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సూచించారు. రక్తదానం పట్ల అపోహలు వీడి రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడాల ని కోరారు. రక్తదానం చేయడం ఆరోగ్యవంతమైన లక్షణమని తెలిపారు. ఆరునెలలకొకసారి రక్తదానం చేయ వచ్చని అన్నారు. కార్యక్రమంలో వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, వార్డ్ సభ్యులు ఆటో జగన్, దేవరాల నాగార్జున, చిన్న, గురవయ్య, కాశీం, మాధవ పాల్గొన్నారు.


రక్తదానం చేస్తున్న సర్పంచ్ దమ్ము వెంకటయ్య


చిన్నారిని ఆశీర్వదిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ

చిన్నారికి బూచేపల్లి ఆశీర్వాదం

ప్రజాశక్తి - కురిచేడు

గంగ దొనకొండలో భూదాల వెంకట సుబ్బారెడ్డి కుమా ర్తె పుష్పాలంకన వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్మన్ బూచే పల్లి వెంకాయమ్మ పాల్గొని ఆశీర్వదించారు. జడ్పిటిసి ఎన్‌వి నాగిరెడ్డి, బత్తుల సుబ్బయ్య, వీరగంధం కోటయ్య, నుసుం ప్రతాపరెడ్డి, కంటే గంగయ్య పాల్గొన్నారు.

పంట మార్పిడితో తెగుళ్ల నివారణ : ఎఓ

ప్రజాశక్తి -కారంచేడు

పంట మార్పిడి విధానంతో పంటలకు వచ్చే తెగుళ్లను నివారించవచ్చని వ్యవసాయ అధికారి కె.సుధీర్ బాబు తెలిపారు. మండల పరిధిలోని పోతినవారిపాలెం, తిమ్మిడితపాడు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఓ మాట్లాడుతూ శనగపంటలో వచ్చే ఎండు, వేరుకుళ్లు తెగుళ్ల నివారణకు రైతులు తప్పనిసరిగా పంట మార్పిడి విధానం అమలు చేయాలన్నారు. వేరుశనగకు బదులుగా మొక్కజొన్న, సజ్జ పంటలు సాగు చేసుకోవాలన్నారు. తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు. విశిష్టతో కూడిన గుర్తింపు కార్డుల కోసం రైతులు తమ పేర్ల రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. పేర్లు నమోదు చేయించుకొన్న రైతులకు ప్రత్యేక యూనిక్ నెంబర్లతో కూడిన గుర్తింపు కార్డులు ఇస్తారని తెలిపారు. పిఎం కిసాన్, అన్న దాత సుఖీభవ లాంటి ప్రభుత్వ పథకాలు పొందాలంటే యూనిక్ నెంబరు తప్పనిసరి అని తెలిపారు.



కారంచేడులో మాట్లాడుతున్న ఎఓ సుధీర్‌బాబు



అద్దంకిలో పంటలను పరిశీలిస్తున్న అధికారులు

ఈ కార్యక్రమంలో ఎటిఎం హారిక, గ్రామ వ్యవసాయ సహాయకుడు వెంకటయ్య, రైతులు పాల్గొన్నారు.

అద్దంకి : ప్రభుత్వ పథకాలకు ప్రత్యేక గుర్తింపు నంబరు తప్పనిసరి అని ఉద్యాన శాఖ అధికారి ఎస్.దీప్తి తెలిపారు. అద్దంకిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దీప్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రత్యేక గుర్తింపు సంఖ్య కోసం గ్రామ వ్యవసాయ సహాయకులు వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. రాయితీ పై బిందు మరియు తుంపర సేద్య పరికరాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఓ కొర్రపాటి వెంకటకృష్ణ గ్రామ వ్యవసాయ సహాయకులు శేషారావు,వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

మార్టూరు : సొంత వ్యవసాయ భూములు కలిగిన ప్రతి రైతు రైతు సేవా కేంద్రాలలో తమ భూమి వివరాలను నమోదు చేయించుకుని విశిష్ట గుర్తింపు సంఖ్యతో కూడిన గుర్తింపు కార్డు పొందాలని మార్టూరు ఎడిఎ శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని బబ్బేపల్లి,రాజు గారిపాలెం రైతులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ

రహదారి నిబంధనలు పాటించాలి

జిల్లా రవాణా శాఖ అధికారి పరంధామరెడ్డి

పజాశక్తి - చీరాల

జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా జిల్లా రవాణా శాఖ అధికారి టికె. పరంధామ రెడ్డి ఆదేశాల మేరకు వివిధ స్కూల్స్, కళాశాలల వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేగంగా వాహనాలు నడుపుతున్న, వాహానాలకు సంబంధించిన పత్రాలు లేని వారి అదుపులోకి తీసుకొని అపరాధ రసుం విధించారు.బీతింగ్ ఎన్‌లైజర్ నిర్వహించారు. ఈ సందర్భంగా చీరాల మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ బి. రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ స్కూల్ మరియు కళాశాలల వద్ద వాహానాలను అధిక వేగం, రాష్ గా నడుపుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నట్లు తెలిపారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. స్కూల్స్ మరియు కళాశాలల వద్ద విద్యార్థులు రోడ్డు క్రాస్ చేసే అవకాశం ఉందన్నారు. అలాంటి ప్రదేశాల్లో ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా వాహానాలను నెమ్మదిగా నడపాలన్నారు. లేకుంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. కొన్ని స్కూల్ వద్ద స్కూల్ జోన్ బోర్డులు లేనట్లు గుర్తించినట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడ స్కూల్ జోన్ బోర్డులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం తాగి వాహానాలు నడిపినా, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహానాలు నడిపిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ఫోర్ వీలర్ నడిపే వారు సీటు బెల్టు ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటారు వాహన తనిఖీ అధికారులు పి. అంకమ్మ రావు, బి. కిశోర్ బాబు, కె.రవి నాయక్, రవాణా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బ్రీతింగ్ ఎన్‌లైజర్ నిర్వహిస్తున్న పోలీసు అధికారులు

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

ప్రజాశక్తి- కారంచేడు

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగిన ఘటనలో ఓ పూరిల్లు దగ్ధమైంది. ఈ ఘటన మండల పరిధిలోని ఆదిపూడి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో రెండు లక్షలమేర ఆస్తి నష్టం వాటిల్లింది. అందిన వివరాల ప్రకారం.. ఆదిపూడి గ్రామానికి చెందిన మిరియాల శివమ్మ పూరింటిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయ్యింది. దీంతో మంటలు చెలరేగడంలో పూరిల్లు దగ్ధమైంది. ఇంటిలోని సామాన్లు, దుస్తులు ,బీరువాలోని బంగారు నగలు, నగదు పూర్తిగా కాలి బూడిదఅయ్యింది. బాధితురాలు ఒంటిపై దుస్తులతో మిగిలిపోయింది. అన్ని ప్రమాదం గురించి సమాచారం అందుకున్న తహశీల్దారు జి.నాగరాజు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం తక్షణ సాయం కింద బియ్యం, కందిపప్పు, దుప్పట్లు, ఇతర సామగ్రి అందజేశారు.



నిత్యావసరాలు అందజేస్తున్న తహశీల్దారు

పాఠశాలకు వంట పాత్రలు అందజేత

ప్రజాశక్తి- అద్దంకి

స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (మెయిన్) కు పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి మనుమరాలు మహిమాన్విత పుట్టినరోజు సందర్భంగా వంట పాత్రలు అందజేశారు. రూ.5 వేల విలువైన గ్యాస్ స్టౌవ్, వంటపాత్రను ప్రధానోపాధ్యాయుడు . పురుషోత్తంకు అందజేశారు. ఈ సందర్భంగా దాత శ్రీరామచంద్ర మూర్తి మాట్లాడుతూ విద్యార్థులకు శుచికరమైన, రుచికరమైన, పోషక విలువలు కలిగిన భోజనం అందించాలన్నారు. తగిన పోషకాహారం లభిస్తే విద్యార్థులు కూడా మరింత ఉత్సాహంతో చదువుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్- ఎస్.తార, ఎం. కోటేశ్వరరావు, పొడపాటి కష్ణారావు, ఎస్ఎంసి సభ్యులు పరిటాల నాగరాజు, సిఆర్‌పి ఎం.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



వంటపాత్రలు అందజేస్తున్న దాత శ్రీరామచంద్రమూర్తి

రేషన్ దుకాణాల్లో తనిఖీ

ప్రజాశక్తి-వేటపాలెం

సివిల్ సప్లై అధికారులు రెండోరోజూ బుధవారం మండల రేషన్ దుణాల్లో తనిఖీలు నిర్వహించారు పందిళ్ళపల్లి పంచాయతీ పరిధిలోని 13,15వ నంబర్ రేషన్ దుకాణలలో తనిఖీలు నిర్వహించారు. సరుకులలో ఎలాంటి వ్యత్యాసం లేదని అధికారులు నిర్ధారించారు. మంగళ వారం నిర్వహించిన తనిఖీల్లో పందిళ్ళపల్లి పంచాయతీ పరిధిలోని 16వ నంబరు రేషన్ దుకాణంలో 5 క్వింటాళ్ల బియ్యం, మూడు చక్కెర ప్యాకెట్లు వ్యత్యాసం ఉన్నట్లుగా గుర్తించారు. డీలర్ పై 6ఏ కేసు నమోదు చేసినట్లు తహశీల్దారు పార్వతి తెలిపారు. రెండు రోజుల పాటు రేషన్ దుకాణాలలో తనిఖీలు నిర్వహించడం పట్ల ఇది రాజకీయ కోణంగా రేషన్ డీలర్లు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ తనిఖీల్లో చీరాల సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దారు గీతారాణి, రెవెన్యూ అధికారులు తదిరులు పాల్గొన్నారు.



రేషన్ దుకాణంలో తనిఖీ చేస్తున్న అధికారులు

గూడపాటికి పితృవియోగం

ప్రజాశక్తి - రేపల్లె

రేపల్లె పట్టణానికి చెందిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావుకు పితృవియోగం కలిగింది. ఆయన తండ్రి గూడపాటి వెంకటేశ్వర్లు బుధ వారం మతి చెందారు. ఈ విషయం గురించి తెలుసుకున్న మంత్రి అనగాని సత్యప్రసాద్ వెంకటేశ్వర్లు మృతదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న మంత్రి



బీరువాను బహూకరిస్తున్న దాతలు

పాఠశాలకు బీరువా బహూకరణ

పంగులూరు : మండల పరిధిలోని కొండ మంజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కార్యాలయ వినియోగం నిమిత్తం దాత పంచుమర్తి రాజబాబు రూ.10 వేల విలువైన బీరువాను బుధవారం బహూకరించారు. పదో తరగతి విద్యార్థిని పంచుమర్తి భవ్యశ్రీ తండ్రి పంచుమర్తి రాజాబాబు ఈ బీరువాను బహూకరించారు. ఈ సందర్భంగా దాతకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమ్మడిశెట్టి అనిత,ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

14న ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి- పంగులూరు : మండల పరిధలోని బూదవాడ గ్రామంలో ఈనెల 14న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు టిడిపి నాయకుడు కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గొట్టిపాటి యూత్ ఆధ్వర్యంలో కారంచేడులోని ఎల్‌వి.ప్రసాద్ నేత్రాలయం వారి సహకారంతో ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. కంటి పరీక్షలకు వచ్చేవారు ఆధార్ కార్డు తమ వెంట తెచ్చుకోవాలని ఆయన కోరారు.

నేటి నుంచి శిక్షణా తరగతులు

ప్రజాశక్తి- నిజాంపట్నం : పల్లపట్ల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీలకు పోషణ్ బీ - పడాయి బీ పై ఈ నెల 13 నుంచి 15 వరకూ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు సిడిపిఒ ఎం.అనసూయ తెలిపారు. అడవులదీవి జడ్పీహెచ్‌ఎస్ లో 44 మంది, గోకర్ణమఠం యూపీ స్కూల్ లో 45 మంది, గుళ్ళపల్లి జడ్పీహెచ్‌ఎస్ లో 47 మందికి శిక్షణా తరగుతులు నిర్వహిస్తున్నట్లు సిడిపిఒ తెలిపారు.

సంతమాగులూరు : అంగన్‌వాడీలకు ఈనెల 13 నుంచి 15 వరకూ పోషణ్ బీ - పడాయి బీపై శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు సిడిపిఒ డి.సుధ తెలిపారు. మొదటి విడతగా మండల పరిధిలోని ఏల్చూరు గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 40 అంగన్‌వాడీలకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అదేవిధంగా బల్లికురవ మండలం కొప్పెరపాడు జిల్లా పరిషత్ హై స్కూల్‌లో మరో 40 మంది అంగన్‌వాడీలకు శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు సిడిపిఒ తెలిపారు.

పన్నుల వసూలుపై సమీక్ష

ప్రజాశక్తి - నిజాంపట్నం : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి, ఇఒపిఆర్‌డి ఎం.రవి శంకర్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులతో ఎస్‌డబ్ల్యూపీసీ, ఇంటి పన్నులు వసూలుపై డిఎల్‌పిఒ శ్రీనివాసన్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పన్నుల వసూలు పై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దష్టి సారించాలన్నారు. .అనంతరం ఇటీవల డిఎల్‌పిఒగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసన్‌ను ఎంపీడీవో, ఇఒపిఆర్‌డి, పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మండలంలోని హారిస్ పేట పంచాయతీలో 100 శాతం ఇంటి పన్నులు వసూలు చేసిన పంచాయతీ కార్యదర్శి బి.నాగ సుబ్బారావును డిఎల్‌పిఒ, ఎంపిడిఒ, ఇఒపిఆర్‌డి సన్మానించారు.

శింగరకొండలో ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి -అద్దంకి : అద్దంకి మండలం సింగరకొండ క్షేత్రంలో కొలువై ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామికి అశ్లేషనక్షత్రం, మాఘపూర్ణిమ సందర్భంగా బుధవారం లక్ష తమలపాకుల ప్రత్యేక పూజలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ప్రాత్ణకాల సుప్రభాతం గోపూజ బిందెతీర్థం అనంతరం స్వామి వారికి అభిషేకం, అలంకరణ చేశారు. అనంతరం వేదపండితులు, అర్చకులు, ఉభయ దాతలు వేదస్వస్తి మంగళవాయిద్యములతో ఆలయ ప్రదక్షిణ చేశారు. ఈ కార్యక్రమంలో కోనేటి వేంకటేశ్వర్లు, కుమారి, కళ్యాణ్ కుమార్, కళ్యాణి దంపతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్అన్సారియా

జాతీయ ఆరోగ్య కార్యక్రమాల

లక్ష్యాలు సాధించండి: కలెక్టర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రప్రభుత్వం నిర్దేశించిన అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా వైద్యాధికారులను ఆదేశించారు. ఒంగోలు ప్రకాశం భవనంలో బుధవారం జిల్లాలో పనిచేస్తున్న వైద్య అధికారులకు ప్రోగ్రాం అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సకాలంలో సాధించని వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మాతాశిశు మరణాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. హై రిస్క్ గర్భిణీలను గుర్తించి పూర్తి వ్యాధి నిరోధిక టీకాలు అందించాలన్నారు. తల్లి జన్మనిస్తూ మరణించకూడదని, ఏ బిడ్డ జన్మిస్తూ మరణించకూడదనే నినాదంతో ప్రతి ఆరోగ్యశాఖ సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలన్నారు. డిఎం,హెచ్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అందరు ప్రభుత్వం వారు కేటాయించిన జాబ్ చార్ట్ ప్రకారం విధులు నిర్వహించాలన్నారు. ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాల ఎస్‌పిఎం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.తిరుమలరావు మాట్లాడుతూ ఈ నెల 14 నుంచి ప్రారంభమవుతున్న కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలపై ప్రోగ్రాం అధికారులకు, వైద్యాధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. కేన్సర్ సర్వే చేసే సిబ్బంది ప్రతి రోజు 60 గృహాలు సందర్శించి అనుమానిత రోగులను గుర్తించి వారిని తదుపరి పరీక్షలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపాలన్నారు. అక్కడ వైద్యాధికారి వారిని పరీక్షించి ప్రతి మంగళ, గురువారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఆంకాలజి వార్డ్ నెంబర్ 222 రూమ్‌కి పంపాలన్నారు. డబ్ల్యుహెచ్ఒ డాక్టర్ సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలపై అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో డిఐఒ డాక్టర్ పద్మజ, డాక్టర్ భగీరధి. డాక్టర్ పద్మావతి, డాక్టర్ సుజన్, డాక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ హేమంత్, డాక్టర్ శ్రీవాణి, డాక్టర్ అనిల్, డిఎంఒ మధుసూధన రావు, ఎపిడమాలజిస్ట్ విక్టర్, మాస్ మీడియా అధికారి డి.శ్రీనివాసులు, డిపిహెచ్ఎన్ఒ, గణాంకాల అధికారి, జిల్లా డేటా మేనేజర్ చల్లా ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

పకడ్బందీగా ఎస్ఎస్‌సి పరీక్షల నిర్వహణ

జేసీ ప్రఖర్‌జైన్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ఎస్ఎస్‌సి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్‌జైన్ ఆదేశించారు. ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై అనుబంధశాఖల అధికారులతో జిల్లా స్థాయి కమిటీ సమావేశం బుధవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. ఎస్-ఎస్‌సి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేయాలని సంయుక్త కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన మాదిరిగా మార్చి 17వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఎస్ ఎస్ సి పరీక్షలు జరుగుతాయన్నారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరుగుతాయని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మార్చి 3 నుంచి 15వ తేదీ వరకు జరుగుతాయని చెప్పారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు 10 కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, ఇంటర్మీడియట్ బోర్డ్ ఆర్ ఐ ఓ యర్రయ్య, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విశిష్ట గుర్తింపు నెంబర్ పొందండి

రైతులకు కలెక్టర్ వెంకటమురళి సూచన

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా



కలెక్టర్ వెంకటమురళి

వ్యవసాయరంగాన్ని పూర్తిగా ఆధునీకరణ చేయాలన్న లక్ష్యంతో కేంద్రప్రభుత్వం రైతులకు ఆధార్ తరహాలోనే 11 నంబర్లతో కూడిన రైతు విశిష్ట గుర్తింపు నెంబరు ఇస్తుందని జిల్లా లోని రైతులందరు రైతు సేవాకేంద్రాల ద్వారా ఈ నెంబరు పొందాలని జిల్లా కలెక్టర్ జె వెంకటమురళి ఒక ప్రకటనలో కోరారు. రానున్న కాలంలో కేంద్ర,రాష్టప్రభుత్వాలు అందించే అన్ని సంక్షేమ పథకాలకు ఈ గుర్తింపు నంబరు కీలకంగా మారుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో సుమారు 1,44,660 మంది పిఎమ్ కిసాన్ లబ్దిదారులున్నారని ఆ రైతులకు ఈ గుర్తింపు కేటాయించవలసి ఉందన్నారు. ఇప్పటివరకు 15 వేల మంది రైతులు ఈ గుర్తింపు నంబరు నమోదు చేసుకున్నారు. జిల్లాలోని రైతులందరు తమ పరిధిలోని రైతుసేవాకేంద్రాలకు వెళ్ళి తమ ఆధార్ కార్డు, పట్టాకార్ పాస్ పుస్తకం, ఆధార్ నెంబరుతో లింక్ అయిన చరవాణి తీసుకుని వెళ్ళి ఫార్మల్ ఐడి నంబరు పొందాలని సూచించారు. జిల్లాలోని 410 రైతు సేవా కేంద్రాలలో జరుగుతున్న ఫార్మల్ రిజిస్ట్రేషన్ పక్రియను తహాశీల్దార్లు, మండల వ్యవసాయాధికారులు నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు. ఈ నెల 20 నాటికి ఫార్మల్ రిజిస్ట్రేషన్ పక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నంబరును పిఎం కిసాన్,ఆధార్ అనుసంధాన గుర్తింపు కోసం యూనిఫైడ్ లాండ్ ఏపిపికి అనుసంధానం చేస్తారు కనుక రైతులందరు ఈ విశిష్ట గుర్తింపు నంబరు పొందాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

జిల్లాలో స్వచ్ఛతా గ్రీన్ లీఫ్ విధానం: జేసీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో స్వచ్ఛతా గ్రీన్ లీఫ్ విధానం అమలు కోసం సంబంధిత జిల్లా అధికారులు తమ వంతు కృషి చేయాలని సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ కోరారు.కేంద్ర ప్రభుత్వం గ్రామీణ నీటిసరఫరా, పారిశుధ్య శాఖ, టూరిజం శాఖ తో కలసి ప్రారంభించిన "స్వచ్ఛతా గ్రీన్ లీఫ్" విధానానికి సంబంధించి మొదటి జిల్లా కమిటీ సమావేశాన్ని సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించడం జరిగింది. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ,బాపట్ల డివిజన్, చీరాల డివిజన్, రేపల్లె డివిజన్ కమిటీలతో సమావేశం నిర్వహించారు. సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారులు, జిల్లా పంచాయతీ అధికారి, గ్రామీణ నీటిసరఫరా పర్యవేక్షక ఇంజనీర్, డివిజన్ స్థాయిలో రెవిన్యూ డివిజన్ అధికారులు, గ్రామీణ నీటిసరఫరా డిఈఈ లు ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో గ్రామీణ నీటిసరఫరా శాఖ ఈఈ ఎం అనంతరాజు,జిల్లా పంచాయితీ అధికారి ప్రభాకర్,డిఆర్‌డిఎ పీడి పి పద్మ,జిల్లా పరిషత్ డిప్యూటి సిఇవో కృష్ణ,బాపట్ల, చీరాల ఆర్‌డివోలు పి గ్లోరియా, చంద్రశేఖర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

డిఆర్‌డిఎ పీడీగా నారాయణ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రకాశం జిల్లా డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్‌గా టి.నారాయణను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఈయన ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ఆర్థిక శాఖ అసిస్టెంట్ సెక్రటరీగా పనిచేస్తున్నారు. ఈయన ఏడాది పాటు డిప్యూటేషన్‌పై ప్రకాశం జిల్లా డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్‌గా పనిచేసేటందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎక్స్ అఫిషియో సెక్రెటరీ కరుణ వాకాటి ఉత్తర్వులు జారీ చేశారు.



రిలే దీక్షల్లో మున్సిపల్ కార్మికులు

కొనసాగుతున్న రిలే దీక్షలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

సమ్మె కాల ఒప్పంద జీవోలు ఇవ్వాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు రెండో రోజు రిలే దీక్షలు కొనసాగించారు. ఒంగోలు నగర కార్పొరేషన్ కార్యాలయం ఎదుట జరిగిన కార్యక్రమంలో యూనియన్ నగర కార్యదర్శి టి.విజయమ్మ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రిలే దీక్షలపై రాష్ట్ర ప్రభుత్వ జోక్యం చేసుకొని సమ్మె కాలంలో జరిగిన ఒప్పందాలను జీవోల రూపంలో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆప్కాస్ విధానం రద్దు చేసే యోచన చేయడం కార్మికుల వెట్టిచాకిరీని పెంచేందుకు దోహదపడుతోందన్నారు. ఆప్కాస్ ప్రక్రియ వల్ల కార్మికులకు ప్రతి నెలా వేతనాలు పొందే వెసులుబాటు ఉందన్నారు. తిరిగి కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ విధానం అమలయితే ఆరేడు నెలల పాటు వేతనాలు పెండింగ్‌లో పడే పరిస్థితి ఉంటుందన్నారు .ఆప్కాస్ రద్దు చేసే పని అయితే కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు టి.మహేష్, యూనియన్ నాయకులు యు.రత్నకుమారి, ఎం.బాబు, బి.ప్రవీణ్‌కుమార్, అంకరాజ్, అనిత, మరియబాబు, లాజర్, యశోద, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కార్డుల జారీకి ప్రత్యేక శిబిరాలు

కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఆరేళ్ళ లోపు బాలలకు ఆధార్ కార్డుల జారీ కోసం ప్రత్యేక శిబిరాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోనని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. మహిళాభివద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బందితో బుధవారం ప్రకాశం భవనం లో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆధార కార్డు లేని పిల్లలకు వాటిని తక్షణమే జారీ చేసేందుకు నిర్వహిస్తున్న శిబిరాల తీరు, పురోగతి పై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పనితీరు పేలవంగా ఉన్న సిడిపిఒల, సూపర్‌వైజర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ హేనా సుజన్‌ను ఆదేశించారు. నెట్‌వర్క్ సరిగా రావడం లేదని, గిరిజన ప్రాంతమని, మిషన్ పనిచేయడం లేదని సాకులు చెబుతూ ఇతర శాఖలపై నెపం మోపేలా ప్రవర్తిస్తే సహించబోనని స్పష్టం చేశారు. ఇలాంటి పరిస్థితులే ఉన్నచోట్ల కొందరు సిబ్బంది పని తీరు మెరుగ్గా వుందని కలెక్టర్ అభినందించారు. సాకులు చెబుతూ నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఉపేక్షించబోనని తేల్చి చెప్పారు. ఆధార్ శిబిరాల నిర్వహణ ప్రధాన బాధ్యత ఐసిడిఎస్ అధికారులదేనన్నారు. ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు. పోస్టల్ అధికారుల సహకారం తీసుకుని సమన్వయంతో ఈ శిబిరాలు నిర్వహించాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. జనన ధ్రువీకరణ పత్రాలు వున్న వారికి తక్షణమే ఆధార్ కార్డుల కోసం వివరాలు నమోదు చేయాలన్నారు. జనన ధ్రువీకరణ పత్రాలు లేని వారికి తొలుత వాటిని మంజూరు చేసేలా చూడాలన్నారు. ఈ ప్రక్రియ మొత్తాన్ని కుణ్ణంగా పర్యవేక్షిస్తూ ఆధార్ కార్డుల మంజూరుపై రోజువారీ నివేదికలను తనకు సమర్పించాలని ఐసిడిఎస్ పీడీని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో సిడిపిఒలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగులకు అండగా ఉంటా..

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విద్యుత్ ఉద్యోగులకు ఎలాంటి సమస్య వచ్చినా వారికి అండగా ఉంటానని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్ (రిజిస్టర్ నెంబర్ 1104) 76 వసంతంలో అడుగుపెడుతున్న సందర్భంగా బుధవారం ప్లాటినం జూబ్లీ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా 1950 ఫిబ్రవరి 12లో 114 ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 ఎందరో విద్యుత్ ఉద్యోగాల త్యాగాలతో ఏర్పడింది. ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఒంగోలు సంఘ కొత్త కార్యాలయ ప్రారంభం, కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం, నవ్య బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించారు. ముఖ్య కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజి, ఎపిసిపిడిసిఎల్ ఎస్ఇ కట్టా వెంకటేశ్వర్లు, రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొన్నారు. యూనియన్ ప్రాంతీయ అధ్యక్షులు హరికృష్ణ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో రాష్ట్ర, ఎపిసిపిడిసిఎల్ డిస్కమ్ అధ్యక్షులు, జిల్లా కార్యదర్శి రాచగర్ల సంజీవరావు కార్యనిర్వాహక అధ్యక్షులు బి.సురేష్, విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు

నగర వాసుల

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

కెఎస్.లక్ష్మణరావు విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-గుంటూరు



వాకర్స్‌తో మాట్లాడుతున్న కెఎస్.లక్ష్మణరావు

గుంటూరు నగర ప్రజల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపించాలని ఎమ్మెల్సీ కెఎస్,లక్ష్మణరావు కోరారు. బుధవారం నగరంలో కెఎస్ లక్ష్మణరావు వివిధ ప్రజాసంఘాల నాయకులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. గుజ్జనగుండ్ల వాకింగ్ ట్రాక్, ఎన్‌టిఆర్ స్టేడియంలో వాకర్స్‌ను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. శాసనమండలలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఇప్పటివరకు నిర్మాణాత్మకమైన ప్రతిపక్ష పాత్రను పోషిస్తున్నట్లు చెప్పారు. రానున్న రోజుల్లో కూడా ఆ విధమైన కృషిని కొనసాగిస్తామని చెప్పారు. రైతాంగం నుండి విద్యావంతులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, అన్ని రకాల ప్రజల సమస్యలను శాసనమండలిలో వారి గొంతుగా గళం వినిపిస్తానని చెప్పారు. కార్యక్రమంలో యుటిఎఫ్ ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు, జిల్లా అధ్యక్షులు యు.రాజశేఖర్‌రావు, జిల్లా సహాధ్యక్షురాలు నాగమణి, మధ్యతరగతి ఉద్యోగుల ఫోరం నాయకులు వి.వి.కె.సురేష్, ఎల్.ఎస్.భారవి, డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు ఎం.సూర్యారావు, సిఐటియు జిల్లా నాయకులు కె.నళినీకాంత్, అవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.ఎ.చిష్టీ, జెవివి నాయకులు వెంకట్రావు, ఐద్వా నగర కార్యదర్శి ఎ.కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

'పది' విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-మార్కాపురం

పట్టణంలో ఇటీవల నూతనంగా ఆవిష్కరింపబడిన 'లయన్స్ క్లబ్-మార్కాపురం శాఖ' సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. తొలి సేవా కార్యక్రమాన్ని స్థానిక జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం చేపట్టింది. పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులు 255 మందికి స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ముఖ్యఅతిథిగా ఉప విద్యాశాఖ అధికారి బి.శామ్యూల్ జాన్ పాల్గొనగా లయన్స్ క్లబ్-మార్కాపురం శాఖ అధ్యక్షులు టి.వి.రామకృష్ణారావు, క్లబ్ కార్యదర్శి, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మునగాల చంద్రశేఖర్‌రెడ్డి, కోశాధికారి బివి.రంగయ్య పాల్గొన్నారు.